మానేరు
# జనత ®
తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక

24.03.2025 సోమవారం Monday | సంపుటి (Volume): 09 | సంచిక (Issue): 340 | పేజీలు : 8 Pages : 8 | Published from : Karimnagar

సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..
ఔత్సాహికులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

## సన్‌రైజర్స్.. అదిరిపోయే బోణీ

ఇషాన్ సూపర్ సెంచరీ
సన్‌రైజర్స్ హైదరాబాద్ 286-6
రాజస్థాన్‌పై భారీ విజయం
స్టేడియం అటెండెన్స్ 32,470



07

## మళ్లీ మన రాజ్యం వస్తుంది



నేను కేసీఆర్ అంత మంచోణ్ణి కాదు
రాసి పెట్టండి.. ఏ ఒక్కర్నీ వదిలేది లేదు
డీలిమిటేషన్‌తో దక్షిణాదికి నష్టం
వరంగల్‌లో రజతోత్సవ సభతో
సన్నాసుల నోళ్లు మూతపడాలి
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

03



# అసెంబ్లీలో డీలిమిటేషన్‌పై నేడు తీర్మానం

ప్రవేశపెట్టనున్న సీఎంరేవంత్ రెడ్డి
రాజకీయ పార్టీల అభిప్రాయాల స్వీకరణ
సభలో ప్రశ్నోత్తరాలు రద్దు పద్దులపై డిస్కస్

డీలిమిటేషన్ను వ్యతిరేకంగా నేడు అసెంబ్లీలో తీర్మానం చేయనున్నారు. ఈ తీర్మానాన్ని ముఖ్య మంత్రి రేవంత్రెడ్డి సభలో ప్రవేశపెట్టనున్నారు. దీనిపై వివిధ రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలు తెలపనున్నాయి. బీజేపీ మినహా మిగిలిన పక్షాలన్నీ డీలిమిటేషన్ను వ్యతిరేకిస్తున్నాయి.

**హైదరాబాద్, జనతా న్యూస్:** ఉత్తరాది రాష్ట్రాల్లో ఎక్కువ సీట్లు పెరిగే విధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆయా ప్రాంతాల్లో సీట్లు పెంచుకుని మళ్లీ అధికారంలోకి రావాలని కమలం పార్టీ ప్రయత్నిస్తున్నదని వివిధ రాజకీయ పార్టీలు ఆరోపిస్తున్నాయి. దక్షిణాది రాష్ట్రాలకు రాజకీయ ప్రాతినిధ్యం తగ్గేలా చేసి ఇక్కడి రాష్ట్రాలను నామమాత్రం

మిగతా 2 లో



## భద్రాచలం ఆలయ అభివృద్ధిపై సీఎం నజర్


భూసేకరణ, నిధుల వివరాలు సిద్ధం చేయాలంటూ అధికారులకు ఆదేశం
సీతారాముల కల్యాణానికి రావాలంటూ సీఎం రేవంత్‌కు మంత్రి సురేఖ ఆహ్వానం



## విపక్షాలవి అవకాశవాద రాజకీయాలు

హామీల అమలు చేతగాక డీలిమిటేషన్‌పై దుష్ప్రచారం
కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ఎంఐఎం సయోధ్య: కిషన్‌రెడ్డి

02





## బెట్టింగ్ యాప్స్ రచ్చలోకి అగ్ర నటులు

బాలకృష్ణ, ప్రభాస్, గోపీచంద్‌పై సైబర్ క్రైం విభాగానికి న్యాయవాది ఫిర్యాదు
ఫన్-88యాపను ప్రమోట్ చేశారని ఆరోపణ.. రాష్ట్రంలో బెట్టింగ్ యాప్స్‌పై 385 ఫిర్యాదులు

02

## కాంగ్రెస్ పాలన రైతులకు శాపం

వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలి
మాజీమంత్రి హరీశ్‌రావు
వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటల పరిశీలన





## రాజ్యాంగాన్ని రక్షించుకుంటేనే మనుగడ

గాంధేయ మార్గంలో ఊరూరా పాదయాత్రలు చేపట్టాలి
పనిచేయని పార్టీ నేతలపై చర్యలు: మహేశ్ గౌడ్

**హైదరాబాద్, జనతా న్యూస్:** రాజ్యాంగాన్ని రక్షించుకుంటేనే దేశ మనుగడ సాధ్యమని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ వ్యాఖ్యానించారు. కేంద్రంలోని బీజేపీ రాజ్యాంగ విలువలను కాలరాస్తూ,

మిగతా 2 లో

## కేసీఆర్ సన్నిహిత నేతకు బీదర్‌లో దొంగ నోట్ల ప్రింటింగ్ ప్రెస్!



ఎన్నికల్లో బీఆర్ఎస్ పంచింది ఆ నోట్లే
కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపణలు

**కరీంనగర్, జనతా న్యూస్:** కేసీఆర్ సన్నిహితుడైన ఓ బీఆర్ఎస్ నాయకుడికి బీదర్‌లో దొంగ నోట్ల ప్రింటింగ్ ప్రెస్ ఉందని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. కేసీఆర్ మనుషులు బీదర్‌లో దొంగనోట్లు ముద్రించారన్నారు. ఆ ప్రింటింగ్ ప్రెస్‌ను మూసివేసేందుకు తెలంగాణ రాష్ట్ర పోలీసులు వెళితే ఒత్తిడి తెచ్చి, అక్కడికి వెళ్లకుండా చేశారని పేర్కొన్నారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పంచిన

మిగతా 2 లో



03

# సన్నబియ్యం వచ్చేస్తున్నాయ్

గోదాముల నుంచి డిపోలకు బియ్యం తరలింపు ప్రక్రియ ప్రారంభం
29కల్లా అన్నిచోట్లకూ చేర్చే ప్రణాళిక.. ఏప్రిల్ కోటా 2 లక్షల టన్నులు
ఉగాది నుంచి సన్నబియ్యం.. సాగర్ ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరు
గత ప్రభుత్వం నీటి వాటాను సరిగా వినియోగించుకోలేదు
త్వరలో ఎస్ఎల్‌బీసీ పనులు తిరిగి ప్రారంభిస్తాం: మంత్రి ఉత్తమ్

## చైనా ఉత్పత్తులపై భారత్ సుంకం

చవక సరుకుల నుంచి దేశీయ పరిశ్రమలను కాపాడటానికే నిర్ణయం
ప్లాస్టిక్, అల్యూమినియం ఫాయిల్స్ సహా ఐదు రకాల ఉత్పత్తులకు వర్తింపు



02



## 42% బీసీ రిజర్వేషన్ల అమలుకు జీవో ఇవ్వాలి

బీసీ సంఘం అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృష్ణయ్య

**హైదరాబాద్, జనతా న్యూస్:** విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు వెంటనే జీవోలు జారీ చేయాలని 26 బీసీ కుల సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ రిజర్వేషన్ల

మిగతా 2 లో

## 11 వేల ఎకరాల్లో నష్టం

అధికారులు నివేదికను పంపాలి
రుణమాఫీపై విమర్శించే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదు
మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



03

# అసెంబ్లీలో డీలిమిటేషన్‌పై నేడు తీర్మాణం

మొదటి పేజీ తరువాయి

చేయాలని మోడీ ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని, కాంగ్రెస్సహా ప్రాంతీయ పార్టీలన్నీ అభి ప్రాయపడుతున్నాయి.

**చెన్నయ్ లో అఖిలపక్ష సమావేశం**

డీలిమిటేషన్కు వ్యతిరేకంగా శనివా రం చెన్నయ్ అఖిలపక్ష సమా వేశం జరిగింది. దీనికి కేంద్రం లోని బీజేపీ భాగస్వామ్య పక్షాలు, వైఎస్ఆర్సీపీ ప్రతినిధులు అటెండ్ కాలేదు. ఇందులో పాల్గొన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. తాము డీలిమిటేషన్కు వ్యతిరే కంగా అసెంబ్లీలో తీర్మానం చేస్తామని ప్రకటించారు. త్వరలోనే హైదరాబా ద్ లో అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తా మని, ప్రజలను భాగస్వా మ్యం చేసేందుకు భారీ బహిరంగ సభ సైతం ఏర్పాటు చేస్తామని సీఎం తెలిపారు.

**25 ఏండ్ల పాటు వాయిదా వేయాలని సూచన**

లోక్సభ స్థానాల పెంపును మరో 25 ఏండ్ల పాటు వాయిదా వేయాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్రానికి సూచిస్తు న్నారు.

**543 సీట్లు ఉన్న లోక్సభలో**

ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల సీట్ల సంఖ్య 130 అని, పునర్విభజన తర్వాత ఏర్పడే కొత్త లోక్ సభలో దక్షిణాది ప్రాంతానికి 33 శాతం సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. బీజేపీ 50 శాతం సీట్లు పెంచాలనుకుంటే అలా పెరిగే 272 సీట్లతో మొత్తం లోక్సభ సీట్ల సంఖ్య 815 అవుతుందని, ఇందులో దక్షిణాది రాష్ట్రాలకు 33 శాతం అంటే 272 సీట్లు ఇవ్వాలని సీఎం రేవంత్ డిమాండ్ చేస్తున్నారు. ఈ సీట్లను తమి ళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పుదుచ్చేరి రాష్ట్రాలకు ఇప్పుడున్న ప్రొరేటా ప్రాతిపదికన పంచొచ్చని సూచిస్తున్నారు.

## నేడు అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల రద్దు

డీలిమిటేషన్ తీర్మానంపై చర్చ ఉన్న నేపథ్యంలో నేడు అసెంబ్లీలో ప్రశ్నోత్త రాలను రద్దు చేశారు. తీర్మానం తర్వాత పద్దులపై డిస్కస్ చేయను న్నారు. దీంతో పాటు పంచాయతీ రాజ్, మున్సిపల్ చట్టాల సవరణ చేయ. నున్నారు. కొత్తగా ఆరు మున్సిపాలిటీ లను. కొత్తగూడెం కార్పొరేషన్గా ఏర్పాటు చేయనున్నారు. కొన్ని గ్రామ పంచాయతీల సరిహద్దులు, పేర్లను సైతం మార్చనున్నారు.

# భద్రాచలం ఆలయ అభివృద్ధిపై సీఎం నజర్

**భూసేకరణ, నిధుల వివరాలు సిద్ధం చేయాలంటూ అధికారులకు ఆదేశం**

**సీతారాముల కల్యాణానికి రావాలంటూ సీఎం రేవంత్‌కు మంత్రి సురేఖ ఆహ్వానం**



**హైదరాబాద్, మార్చి 23 :** భద్రాచలం దేవస్థానం అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి సారించారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన భూసేకరణ, నిధులకు సంబంధించి పూర్తి వివరాలను ఇవ్వాలంటూ అధికారులను ఆదేశించా రు. భద్రాచలం దేవస్థానంలో ఏప్రిల్ 6న నిర్వహించే శ్రీరామనవమి కల్యాణ మహోత్సవానికి హాజరుకావా లం టూ ముఖ్యమంత్రిని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఆలయ అర్చకులు, అధికారులు ఆహ్వానించారు. ఆదివారం హైదరాబాద్‌లో సీఎంను ఆయన నివాసంలో కలిసిన వారు.. ఆహ్వా న పత్రాన్ని అందించారు. అలాగే డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రి తుమ్మలనూ ఆహ్వానించారు. అనంతరం శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్‌ను సీఎం, మంత్రులు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్.. భద్రాచలం ఆలయ అభివృద్ధికి అవసరమైన భూసేకరణ, ఇతర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వీటికి సంబంధించి పూర్తి వివరాలను అందించాలని ఆదేశించారు. అనంతరం దేవస్థానం రామాయణ పారాయణదారుడు ఎస్టీజీ అంతర్వేది కృష్ణమాచార్యులు రచించిన తెలుగు కావ్య ప్రబంధ కథలు గ్రంథాన్ని సీఎం ఆవిష్కరించారు. తెలుగులో ఎంతో మంచి గ్రంథాన్ని రా శారని కృష్ణమాచార్యులును ఆయన ప్రశంసించారు. కార్యక్రమంలో సీఎం సలహాదారు నరేందర్ రెడ్డి, దేవాదా య శాఖ ముఖ్య కార్యదర్శి శైల జా రామయ్యర్, ఆ శాఖ కమిషనర్ శ్రీధర్, భద్రాచలం ఆలయ ఈవో రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

**రహీం ఆగాఖాన్‌కు సీఎం అభినందనలు..**

షియా ఇస్మాయిలీ ముస్లిం సమాజానికి 50వ వారసత్వ ఇమామ్‌గా, ఆగాఖాన్ డెవల్‌పమెంట్ నెట్‌వర్క్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన రహీం ఆగాఖాన్‌కు సీఎం రేవంత్ అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో చారిత్రక వారసత్వ సంపద పరిరక్షణ, విద్య, అభివృద్ధి కోసం ఆగాఖాన్ నెట్‌వర్క్ చేస్తున్న కృషి ఎంతో అమూల్యమైందని ఓ ప్రకటనలో కొనియాడారు. రహీం ఆగాఖాన్ నాయకత్వంలో రాష్ట్రానికి ఆగాఖాన్ నెట్‌వర్క్ సహకారం మరింత పెరగాలని సీఎం ఆకాంక్షించారు.

# కేసీఆర్ సన్నిహిత నేతకు బీదర్‌లో దొంగ నోట్ల ప్రింటింగ్ ప్రెస్!

మొదటి పేజీ తరువాయి



నోట్లన్నీ దొంగ నోట్లేనని ఆరోపించారు. ఆదివారం కరీంనగర్‌లోని తెలంగాణ ఉపాధ్యాయ ప్రాంతీయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్, నూతనంగా ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్సీలు మల్క కొమురయ్య, అంజిరెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ.. కేసీఆర్ పాలనతో రాష్ట్రం సర్వనాశనమైందన్నారు. ప్రజలు కాంగ్రెసకు అధికారం అప్పగించినా ఇబ్బందులు తప్పడం లేదని చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే, ఆప్, సీపీఎం పార్టీలు ఒకే చోట చేరి నియోజకవర్గాల పునర్విభజన పేరుతో డ్రామాలు ఆడుతున్నాయని ధ్వజమెత్తారు. స్టాలిన్ ప్రభుత్వం వెయ్యి కోట్ల లిక్కర్ స్కాం చేసిందని ఆరోపించారు. కేరళలోను లిక్కర్ స్కాం బయటపడిందన్నారు. ఆప్, బీఆర్ఎస్ నేతలు మద్యం కుంభకోణంలోనే జైలుకు వెళ్లారని తెలిపారు. కుంభకోణం దొంగలతా చెన్నైలో సమావేశమై పునర్విభజన పేరుతో మోదీ ప్రభుత్వంపై విషం కక్కడమే పనిగా పెట్టుకున్నారన్నారు. దేశ జీడీపీకి పార్లమెంట్‌లో ప్రాతినిధ్యానికి సంబంధం ఏంటని సంజయ్ ప్రశ్నించారు. ఇక ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు ఇవ్వాలని అడుగుతుంటే డబ్బుల్లేవని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం, 18 శాతం కమీషన్లు ఇస్తే కాంట్రాక్టర్లకు మాత్రం బిల్లులు ఇస్తున్నారని ఆరోపించారు. విద్యాశాఖను అర్బన్ నక్సల్స్ చేతిలో పెట్టి తుపాకీ రాజ్యం తేవాలని కాంగ్రెస్ భావిస్తోందని విమర్శించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులను కాంగ్రెస్ మోసం చేస్తోందని, తపస్ పక్షాన వారి సమస్యల పరిష్కారానికి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. పోరాటాల వల్ల ఉద్యోగాలు పోతే బీజేపీ టికెట్లు ఇచ్చి గెలిపించుకుంటామని తెలిపారు.

**కేటీఆర్ వ్యాఖ్యలు అవమానకరం**

ఈ భూమిపై ధర్మం ఉన్నంత వరకు అయోధ్య ఉంటుందని, అయోధ్య లేదని కేటీఆర్ వ్యాఖ్యానించడం అవమానకరమని బండి సంజయ్ అన్నారు. 'హిందూ ఆచారాలను అవమానించినంత మాత్రాన ప్రాచుర్యం పొందలేరని గుర్తుంచుకో.. ట్విటర్ టిల్లూ' అంటూ ఆదివారం ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు. కేసీఆర్, కేటీఆర్ కరీంనగర్‌కు వచ్చినప్పుడల్లా హిందువులను హేళన చేస్తారని మండిపడ్డారు.

# 42% బీసీ రిజర్వేషన్ల అమలుకు జీవో ఇవ్వాలి: ఆర్ కృష్ణయ్య

మొదటి పేజీ తరువాయి



బిల్లులను కేంద్రానికి పంపి చేతులు కట్టుకుని కూర్చోకుండా పార్లమెంట్‌లో దానిని ఆమోదించే వరకు పోరాటం కొనసాగించాలని పేర్కొన్నారు. ఆదివారం బీసీ భవన్‌లో 26 బీసీ కుల సంఘాల నాయకుల ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ల అమలు భవిష్యత్ కార్యాచరణపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో బీసీ సంఘం అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృష్ణయ్య మాట్లాడు తూ.. బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో రెండు బిల్లులు పాస్ చేయడం చారిత్రాత్మకమని అన్నారు. వాటి అమలుకు తక్షణం జీవోలు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# చైనా ఉత్పత్తులపై భారత్ సుంకం

**చవక సరుకుల నుంచి దేశీయ పరిశ్రమలను కాపాడటానికే నిర్ణయం**

**ఫ్లాస్కులు, అల్యూమినియం ఫాయిల్స్ సహా ఐదు రకాల ఉత్పత్తులకు వర్తింపు**



న్యూఢిల్లీ, మార్చి 23: ఫ్లాస్కులు, పలచటి అల్యూమినియం రేకులు (ఫాయిల్స్) సహా మొత్తం ఐదు రకాల చైనా ఉత్పత్తులపై భారత్ యాంటీ డంపింగ్ సుంకాన్ని విధించింది. చైనా నుంచి దిగుమతి అయ్యే చవక ఉత్పత్తుల నుంచి దేశీయ పరిశ్రమలను రక్షించే లక్ష్యంతో కేంద్రం ఈ చర్య తీసుకుంది. వీటిలో సాఫ్ట్ ఫెర్రైట్ కోర్స్, వాక్యూమ్‌తో కూడిన ఫ్లాస్కులు, అల్యూమినియం ఫాయిల్స్, ట్రైక్లోరో ఐసోసైనారిక్ యాసిడ్, పాలీవినైల్ క్లోరైడ్ పేస్ట్ రెజిన్ ఉన్నాయి. వీటి మీద సుంకాలను టన్నుకు 276 డాలర్ల నుంచి అత్యధికంగా 1732 డాలర్ల వరకూ విధించారు. ఈ మేరకు కేంద్ర ఆర్థికశాఖకు చెందిన 'పరోక్ష పన్నులు, కస్టమ్స్ సుంకాల సెంట్రల్ బోర్డు' వేర్వేరు నోటిఫికేషన్లను జారీ చేసింది. తాజా సుంకాలు అల్యూమినియం ఫాయిల్స్‌పై ఆర్నెళ్లపాటు, మిగిలిన ఉత్పత్తుల మీద ఐదేళ్లపాటు అమల్లో ఉంటాయని పేర్కొంది. పాలీవినైల్ క్లోరైడ్ పేస్ట్ రెజిన్ విషయంలో మాత్రం చైనాతోపాటు కొరియా, మలేషియా, నార్వే, తైవాన్, థాయ్‌లాండ్ దేశాలకు చెందిన వాటి మీద కూడా ఐదేళ్లపాటు నిషేధం ఉంటుందని తెలిపింది.

# రాజ్యాంగాన్ని రక్షించుకుంటేనే మనుగడ

మొదటి పేజీ తరువాయి



మనువాద రాజ్యాంగాన్ని తీసుకురావాలని ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. మతవాదుల నుంచి దేశాన్ని కాపాడుకోవా లంటే.. మరోసారి గాంధేయ మార్గంలో 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్' పేరుతో గ్రామాల్లో పాదయాత్రలు చేపట్టి రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా మైలార్‌దేవ్‌పల్లిలో 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్' సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా మహేశ్‌గౌడ్ హాజరై మాట్లాడారు. 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్' కార్యక్రమాన్ని కాంగ్రెస్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని పార్టీశ్రేణులు విజయవంతం చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేసి అంబేద్కర్ గొప్పతనాన్ని చాటి చెప్పాలన్నారు. కాంగ్రెస్‌లో పదవులు అనుభవిస్తూ పార్టీ కోసం పనిచేయని నాయకులపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కాగా, స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలంటే పాదయాత్రలు చేపట్టి ప్రజల సమస్యలను గుర్తించి పనిచేయాలని కాంగ్రెస్ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కోట నీలిమ పి లుపునిచ్చారు. 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా గాంధీభవన్‌లో సికింద్రాబాద్ పరిధిలోని ఐదు ని యోజకవర్గాల నేతల సన్నాహక భేటీలో వారు పాల్గొని మాట్లాడారు.

# విపక్షాలవి అవకాశవాద రాజకీయాలు

**హామీల అమలు చేతగాక డీలిమిటేషన్‌పై దుష్ప్రచారం**

**కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ఎంఐఎం సయోధ్య: కిషన్‌రెడ్డి**



**హైదరాబాద్, మార్చి 23 :** కాంగ్రెస్, డీఎంకే, బీఆర్ఎసలవి అవకాశవాద రాజకీయాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి మండిపడ్డారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ప్రారంభం కాకున్నా, దక్షిణాదికి అన్యాయం జరుగుతోందని తప్పుడు ప్రచారం చేస్తూ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాయని దుయ్యబట్టారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతగాక భాష, ప్రాంతం పేరిట దుష్ప్రచారం చేస్తున్నాయని అన్నారు. చెన్నైలో జరిగిన సమావేశంలో డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీ పడి మాట్లాడటం చూస్తుంటే వారి నిజస్వరూపం బయటపడిందని విమర్శించారు. దేశంలో లేని సమస్యను సృష్టించి.. బీజేపీకి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ రెండు పార్టీలు కలిసి పనిచేస్తున్నాయని ఆరోపించారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. దక్షిణాది ప్రజల సంక్షేమం కోసం బీజేపీ చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. హిమాచల్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీజేపీదే అధికారమని స్పష్టం చేశారు. దక్షిణాదిన బీజేపీ బలపడకూడదని కాంగ్రెస్, డీఎంకే, బీఆర్ఎసలు కుట్ర పన్నాయని ఆరోపించారు. కుటుంబ, కుంభకోణ, అవినీతి పార్టీలు ముఠాగా ఏర్పడి మోదీ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు.

"డీలిమిటేషన్‌పై కేంద్రం ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. డీలిమిటేషన్ జరగాలంటే దేశవ్యాప్తంగా ముందుగా జనగణన జరగాలి. డీలిమిటేషన్‌పై కమిటీ ఏర్పాటు కావాలి. అన్ని రాష్ట్రాల్లో ఆ కమిటీ అభిప్రాయాలు తీసుకోవాలి. ఈ ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర కీలకం. ఏమీ జరగక ముందే ఏదో జరిగిపోతోందంటూ సీఎం రేవంత్, కేటీఆర్‌లు ఒకే సమావేశంలో మాట్లాడటం విడ్డూరం. ఎన్నికల హామీలు, గ్యారెంటీల అమలుపై సీఎం రేవంత్ దృష్టిపెట్టాలి. కేంద్రంపై, డీలిమిటేషన్‌పై విమర్శలు చేసినంత మాత్రాన కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత తగ్గదని గుర్తుంచుకోవాలి. పార్లమెంటు ఎన్నికల ముందు కూడా ఇవే పార్టీలు బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందని తప్పుడు ప్రచారం చేశాయి. డీలిమిటేషన్ చేసినపుడు కేంద్రం దేశంలోని అన్ని ప్రాంతాలకూ సమన్యాయం చేస్తుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య సయోధ్య కోసం మజ్లిస్ ప్రయత్నిస్తోంది. మహిళా రిజర్వేషన్‌ను అమలు చేయకుండా ఉండేందుకు ఈ పార్టీలు డీలిమిటేషన్ అంశాన్ని వివాదాస్పదం చేస్తున్నాయి. లిక్కర్ స్కాంపై తమిళనాడు సీఎం స్టాలిన్ సమాధానం చెప్పాలి. డీలిమిటేషన్‌పై కాంగ్రెస్.. డీఎంకేను ముందుపెట్టి నాటకం ఆడిస్తోంది. ఆ నాటకంలో కేటీఆర్ కూడా పాత్ర పోషిస్తున్నారు" అని కిషన్‌రెడ్డి అన్నారు. జన గణన పూర్తికావాలంటే ఏడాది పడుతుందని ఒక ప్రశ్నకు సమాధానంగా కిషన్‌రెడ్డి తెలిపారు.

# బెట్టింగ్ యాప్స్ రచ్చలోకి అగ్ర నటులు

**బాలకృష్ణ, ప్రభాస్, గోపీచంద్‌పై సైబర్ క్రైం విభాగానికి న్యాయవాది ఫిర్యాదు**

**ఫన్-88యాపను ప్రమోట్ చేశారని ఆరోపణ..**

**రాష్ట్రంలో బెట్టింగ్ యాప్స్‌పై 385 ఫిర్యాదులు**



**హైదరాబాద్, మార్చి 23 :** బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ల రచ్చలోకి తెలుగు సినీ రంగ అగ్ర నటులు వచ్చి చేరారు. ఈ మేరకు సినీనటులు బాలకృష్ణ, ప్రభాస్, గోపీచంద్‌పై సైబర్ క్రైం విభాగానికి ఆన్‌లైన్‌లో న్యాయవాది ఇమ్మనేని రామారావు ఆదివారం ఫిర్యాదు చేశారు. నందమూరి బాలకృష్ణ, తొట్టెంపూడి గోపీచంద్, ఉప్పలపాటి వెంకటసూర్యనారాయణ రాజు అలియాస్ ప్రభాస్ చైనీస్ బెట్టింగ్ యాప్ అయిన ఫన్-88ను ప్రమోట్ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. యాప్ నిర్వాహకులు మ్యూల్ (ఇతరుల ఆధార్ నంబర్లతో వారికి తెలియకుండానే తీసుకున్న) ఖాతాల ద్వారా కోట్లాది రూపాయలను చైనాకు తరలించారని వివరించారు. దేశ భద్రతకే సవాల్‌గా మారిన ఫన్-88 బెట్టింగ్ యాప్ గూగుల్ ప్లేస్టోర్‌లో అందుబాటులోనే ఉందని, దాన్ని వెంటనే బ్లాక్ చేయాలని రామారావు కోరారు. కాగా, బెట్టింగ్ యాప్స్, వెబ్‌సైట్లపై రాష్ట్రంలోని వివిధ పోలీసు స్టేషన్లు, సైబర్ క్రైం, సైబర్ సెక్యూరిటీ బ్యూరోల్లో ఇప్పటిదాకా 385 కేసులు నమోదైనట్లు సమాచారం. అయితే, బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్లలో పాల్గొన్న వారికి నోటీసులు ఇచ్చి విచారించడానికి ముందు భిన్న కోణాల్లో దర్యాప్తు చేపట్టాలని ఉన్నతాధికారుల నుంచి స్టేషన్‌హౌస ఆఫీసర్లకు ఆదేశాలు అందినట్లు తెలుస్తోంది. ఆత్మహత్య కేసులను రీఓపెన్ చేసి, ఆయా మరణాలకు ఏయే బెట్టింగ్ యాప్స్ కారణం? ఎవరెవరు ఆ యాప్‌లను ప్రమోట్ చేశారు? అనే విషయాలను ధ్రువీకరించుకుని, అన్నింటినీ ఆ కేసుకు జతపర్చాలని సూచించినట్లు సమాచారం. కాగా, బెట్టింగ్ యాప్స్ ద్వారా వేల కోట్ల రూపాయల దంతా సాగుతోందని, ఇందులో అధిక శాతం వాటా చైనా కంపెనీలదేనని దర్యాప్తు అధికారులు పేర్కొంటున్నారు. ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌కు సంబంధించి ప్రభుత్వ అనుమతులు ఉన్న భారతీయ కంపెనీలు 28శాతం జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది. జీఎస్టీ చెల్లించని గేమింగ్ యాప్స్ సంస్థలపై ఇటీవల జీఎస్టీ ట్యాక్స్ ఇంటెలిజెన్స్ అధికారులు కొరడా ఝులిపించారు. 357 వెబ్‌సైట్లను బ్లాక్ చేయడంతోపాటు బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్‌చేశారు. మరోవైపు రాష్ట్రంలో జియో ఫెన్సింగ్ టెక్నాలజీ ద్వారా బెట్టింగ్ సైట్లు యాక్సెస్ కాకుండా అడ్డుకోవడానికి సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటి వరకు 108 అక్రమ బెట్టింగ్ వెబ్‌సైట్లను బ్లాక్ చేయడంతోపాటు 133భారతీయ బెట్టింగ్ ఫ్లాట్‌ఫామ్ సంస్థలకు నోటీసులు జారీ చేశారు. బెట్టింగ్ యాప్‌ల గురించి ఎలాంటి సమాచారం లేదా ఫిర్యాదు ఉన్నా 87126 72222 వాట్సాప్ నంబర్‌కు పంపించాలని సైబర్ క్రైం పోలీసులు పేర్కొంటున్నారు.

# మళ్లీ మన రాజ్యం వస్తుంది




## నేను కేసీఆర్ అంత మంచోణ్ణి కాదు
## రాసి పెట్టండి.. ఏ ఒక్కర్నీ వదిలేది లేదు
## డీలిమిటేషన్‌తో దక్షిణాదికి నష్టం
## వరంగల్‌లో రజతోత్సవ సభతో
## సన్నాసుల నోళ్లు మూతపడాలి
## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**కరీంనగర్ టౌన్, మార్చి 23 :** 'కాంగ్రెసను గెలిపిస్తే ఇందిరమ్మ రాజ్యం వస్తుందన్నారు.. ఇందిరమ్మ రాజ్యం అంటే ఎమర్జెన్సీ.. నిర్బంధం.. సోషల్ మీడియాలో పోస్టు పెట్టగానే కేసులు పెడుతున్నారు! మళ్లీ మన రాజ్యం వస్తుంది.. నేను కేసీఆర్ అంత మంచివాణ్ణి కాదు.. రాసిపెట్టండి. ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదు. విదేశాలకు వెళ్లిన వారిని సైతం వదిలేది లేదు' అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఇప్పుడు ఎవడు పడితే వాడు.. భూమికి జానెడు.. మూడు ఫీట్ల ఎత్తున్నోడు ఎగిరెగిరి పడుతూ కేసీఆర్ గురించి మా ట్లాడుతున్నారని మండిపడ్డారు. వారి రంగంతా బయటపడుతుందని, ప్రజలు ఉ రికించి కొట్టే రోజులు వస్తాయన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశాన్ని కరీంనగర్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా, ఏ రైతును కదిలించినా కళ్ల నుంచి నీళ్లు వస్తున్నాయని, కేసీఆర్ ఉన్నపుడే బాగుండేదంటున్నారని చెప్పారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా గులాబీ జెండా ఎగరడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన చేయాలని బీజేపీ చూస్తోందని, దానివల్ల దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఓటమికి చాలా కారణాలు ఉన్నాయని, అందులో మూడు ముఖ్యమైనవి అసూయ, ద్వేషం, ఆశ అని అ న్నారు. కేసీఆర్ సీఎం అయిన రోజున 5 లక్షలు ఉన్న ఎకరం భూమి ధర.. ఆయన దిగిపోయే రోజు 50 లక్షలకు చేరిందన్నారు. కేసీఆర్ పాలనలో స్థానిక నాయకు లు ఇల్లు, కారు కొనుక్కుంటే ఆ సంపాదన ను చూపించి మంత్రు లు, కేసీఆర్, కేసీఆర్ కుటుంబం దోచుకుంటోందని కాంగ్రెస్, బీ జేపీలు ప్రజల్లో అసూ య కలిగించే ప్రచారం చేశాయని విమర్శించారు. చావు నోట్లో తల పెట్టి తెలంగాణ తెచ్చిన కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమంపై చర్చించే సత్తా లేక దొర అంటూ ఆయనను కలవడం కష్టమని, ఫామ్‌హౌసలో దోచుకున్న సంపద దా చుకున్నాడని ద్వేషం పెంచారన్నారు. కాంగ్రెస్ అమలు కానీ హామీలతో ప్రజల్లో ఆశలు రేపి... అధికారంలోకి వచ్చిందన్నారు. అధికారంలో ఉండగా కొన్ని తప్పులు, లోపాలు జరిగాయని, వాటిని సరిదిద్దుకుంటామని చెప్పారు. ఏప్రిల్ 27న వరంగల్‌లో పార్టీ రజతోత్సవాలను బీఆర్ఎస్ ఖతమైందన్న సన్నాసుల నోళ్లు మూతపడేలా జరుపుకొందామని ఆయన అన్నారు.

**బీఆర్ఎస్ కార్యకర్త బైక్ ఢీకొని మహిళా కానిస్టేబుల్‌కు గాయాలు**

కరీంనగర్ క్రైం: కేటీఆర్ పర్యటన సందర్భంగా కరీంనగర్‌లో చేపట్టిన బైక్ ర్యాలీలో పుల్ల శ్రీకాంత్ అనే బీఆర్ఎస్ కార్యకర్త బుల్లెట్ అదుపుతప్పి గుండాల పద్మజ అనే కానిస్టేబుల్‌పైకి దూసుకెళ్లడంతో ఆమె గాయపడింది. ఆమె పాదంలో ఎముక విరిగింది. పోలీసులు శ్రీకాంత్‌పై కేసు నమోదు చేశారు. కేటీఆర్ ఆస్పత్రికి వెళ్లి పద్మజను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

## ఎండిన పంటకు ఎకరాకు 25 వేలు ఇవ్వాలి

**మాజీ మంత్రి ఎర్రబెల్లి**



**హనుమకొండ, మార్చి 23 :** అందుబాటులో సాగు నీరు ఉ న్నప్పటికీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేక పంటలు ఎండిపోయాయని, ఎండిన పంటలకు ఎకరాకు రూ.25 వేల పరిహారం ఇవ్వాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు డిమాండ్ చేశారు. గురువారం దేవాదుల ఎత్తిపోతల పథకంలో భాగంగా హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం దేవన్నపేట పరిధిలో నిర్మించిన పంప్‌హౌస్‌ను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, పెద్ది సుదర్శన్‌రెడ్డి, దాస్యం వినయ్‌భాస్కర్, చల్లా ధర్మారెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వేలాది మంది రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు.వరంగల్, హనుమకొండ, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, జనగామ, సిద్దిపేట, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల పరిధిలో 5 లక్షల 57 వేల ఎకరాల్లో రెండు పంటలకు నీళ్లు వచ్చేలా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారన్నారు. దేవాదుల మూడో దశ కింద రూ.1494 కోట్లతో రామప్ప నుంచి ఉనికిచర్ల వద్దకు టన్నెల్‌ను పూర్తి చేశారని తెలిపారు. 15 నెలలుగా పనులు సాగకపోవడం తో రైతాంగం తీవ్ర నష్టం చూడాల్సి వచ్చిందన్నారు. కేవలం రూ. ఆరు కోట్లు విడుదల చేయకపోవడంతో 34 రోజుల పాటు ఓఅండ్ఎం స్టాఫ్ స్ట్రయిక్ చేస్తే రైతులు రూ. 600 కోట్లు నష్టపోయారని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ధ్వజమెత్తారు. చివరికి అధికారులు, మంత్రితో మాట్లాడితే రూ.6 కోట్లు విడుదల చేయగా పంపులు నడిచాయని చెప్పారు. దేవాదుల ప్రాజెక్టు బలోపేతానికి కేసీఆర్ సమ్మక్క సాగర్ ప్రాజెక్టును నిర్మించి 365 రోజుల పాటు సాగు నీరు అందిస్తే, ఈ చేతకాని సర్కారు వల్ల రైతాంగం నష్టపోయిందని తాటికొండ రాజయ్య మండిపడ్డారు.

# సన్నబియ్యం వచ్చేస్తున్నాయ్

## గోదాముల నుంచి డిపోలకు బియ్యం తరలింపు ప్రక్రియ ప్రారంభం
## 29కల్లా అన్నిచోట్లకూ చేర్చే ప్రణాళిక.. ఏప్రిల్ కోటా 2 లక్షల టన్నులు
## ఉగాది నుంచి సన్నబియ్యం.. సాగర్ ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరు
## గత ప్రభుత్వం నీటి వాటాను సరిగా వినియోగించుకోలేదు
## త్వరలో ఎస్ఎల్‌బీసీ పనులు తిరిగి ప్రారంభిస్తాం: మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్, మార్చి 23 :** ఉగాది రోజు నుంచి రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో.. రేషన్ డిపోలకు సన్నబియ్యం వచ్చేస్తున్నాయి. గోదాముల్లో(ఎంఎల్ఎస్ పాయింట్లు) నిల్వ ఉ న్న సన్న బియ్యాన్ని చౌక డిపోలకు చేర్చే ప్రక్రియను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆదివారం ప్రారంభించింది. సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూర్యాపేట జిల్లాలోని మట్టపల్లిలో ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో తొలుత ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే సన్నబియ్యం రవాణా ప్రక్రియను ప్రారంభించారు. నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఉన్న గోదాముల నుంచి.. చౌకడిపోలకు బియ్యాన్ని తరలించారు. సోమవారం నుంచి ఇతర జిల్లాల్లో కూడా సన్నబియ్యం రవాణా ప్రారంభిస్తామని పౌర సరఫరాల శాఖ అధికారులు తెలిపారు. సాధారణంగా ప్రతి నెల ఒకటో తేదీ నుంచి చౌక డిపోల్లో బియ్యం పంపిణీ ప్రారంభమవుతుంది. అయితే, ప్రభుత్వ నిర్ణయంతో ఈసారి మార్చి 30, ఉగాది రోజునే సన్నబియ్యం పంపిణీ ప్రారంభించనున్నారు. దీంతో మార్చి29 కల్లా రాష్ట్రంలోని అన్ని చౌకడిపోలకు సన్నబియ్యాన్ని చేర్చడమే లక్ష్యంగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఏప్రిల్ నెల కోటాకు సుమారు 2 లక్షల టన్నుల సన్నబియ్యాన్ని సర్దుబాటు చేస్తున్నారు. కొన్ని జిల్లాల్లో సన్నబియ్యం లేకపోతే.. ఇతర జిల్లాల నుంచి తరలించి గోదాముల్లో నిల్వ చేస్తున్నారు. గత ఖరీఫ్ సీజన్‌లో ప్రభుత్వం కనీస మద్దతు ధరకు అదనంగా క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇచ్చి రైతుల నుంచి సన్నాలు సేకరించింది. గత వానాకాలంలో ప్రభుత్వం 54 లక్షల టన్నుల ధాన్యం సేకరించి మిల్లర్లకు అప్పగించింది. రైస్‌మిల్లర్లు 36 లక్షల టన్నుల బియ్యాన్ని తిరిగి ప్రభుత్వానికి అప్పగించాల్సి ఉండగా ఇప్పటిదాకా 12 లక్షల టన్నుల బియ్యం మాత్రమే వచ్చింది. పీడీఎస్ అవసరాలకు ప్రతి నెలా 2 లక్షల టన్నుల బియ్యం అవసరం. వానాకాలంలో సేకరించిన ధాన్యం వార్షిక కోటాకు సరిపోయే పరిస్థితి లేదు. దీంతో యాసంగి సీజన్‌లో సేకరించే ధాన్యం నుంచి మిగిలిన బియ్యం ప్రొక్యూర్మెంట్ చేసేలా పౌరసరఫరాల శాఖ ఏర్పాట్లు చేస్తోంది. పీడీఎస్ ద్వారా పేదలకు పంపిణీ చేసే బియ్యాన్ని 'బలవర్ధక బియ్యం'(ఫోర్టిఫైడ్ రైస్) రూపంలోనే ఇవ్వనున్నారు. తాజాగా ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబరు7లో ఈ విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. కాగా, ఇదివరకు పంపిణీ చేసినట్లుగానే.. ఆహార భద్రత కార్డుల్లో సభ్యులుగా ఉన్నవారికి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేయనున్నారు. ఇది వరకు రాష్ట్రంలో 90 లక్షల రేషన్ కార్డులుండగా 2.81 కోట్ల మంది లబ్ధిదారులున్నారు. ఇటీవల కొత్త రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న నేపథ్యంలో ఈ సంఖ్య మరింత పెరగనుంది.

## మోసానికి బ్రాండ్ అంబాసిడర్ కాంగ్రెస్

### అసెంబ్లీ సాక్షిగా రుణమాఫీపై మంత్రుల పచ్చి అబద్ధాలు
### మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఆగ్రహం

**సూర్యాపేట, మార్చి 23 :** హామీలను అమలు చేయకుండా, పూటకో అబద్ధం, రోజుకో మోసం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మోసానికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారిందని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ధ్వజమెత్తారు. రుణమాఫీ విషయంలో అసెంబ్లీ సాక్షిగా పచ్చి అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ రుణమాఫీ మోసం, బీజేపీ డీలిమిటేషన్ కుట్రలపై ఆదివారం సూర్యాపేటలో ఆయన మీడియాతో మాట్లాడారు.అమలుకు సాధ్యం కాని హామీలిచ్చి చేతులెత్తేసి, చేయని రుణమాఫీ చేసినట్టు గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి డీలిమిటేషన్ విషయంలో దక్షిణాదికి నష్టం జరుగుతుందని తెలిసి కూడా మంత్రి పదవిని కాపాడుకునేందుకు అర్థంపర్థం లేని వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ హక్కుల సాధన కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు.





# కాంగ్రెస్ పాలన రైతులకు శాపం

### వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలి
### మాజీమంత్రి హరీశ్‌రావు
### వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటల పరిశీలన

**సిద్దిపేట, మార్చి 23:** వడగండ్ల వానతో చాలా గ్రామాల్లో పంట నష్టం జరిగినందున ప్రభుత్వం వెంటనే పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండలం లక్ష్మీదేవిపల్లిలో శనివా రం రాత్రి కురిసిన వడగండ్ల వానకు నష్టపోయిన రైతు ఎల్కపల్లి నర్సింలు వరి పంటను, రైతు రామస్వామి బొప్పాయి తోటను ఆదివారం హరీశ్‌రావు పరిశీలించారు. రైతులతో మాట్లాడి నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రూ.2 లక్షల పంట రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో హామీఇచ్చి సంపూర్ణంగా చేయలేదని దుయ్యబట్టారు.

రూ.2లక్షలకు పైన రుణం ఉన్న రైతులతో పైన డబ్బులు చెల్లించి రుణమాఫీ చేయకుండా ప్రభుత్వం మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతుబంధు రూపంలో కేసీఆర్ రైతులకు నేరుగా సహాయం చేశారని, 11 విడతల్లో రూ.73 వేల కోట్లు రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాల్లో జమచేసిన విషయాన్ని గుర్తుచేశారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతుభరోసా ఎకరాకు రూ.7500 చొప్పున వానకాలం, యాసంగి పంటలకు సంబంధించి రూ. 15 వేల చొప్పున వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఒక్క వరంగల్ జిల్లాలో 1.50 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని, దీనికారణం కాంగ్రెస్ వైఫల్యం అని ధ్వజమెత్తారు.

## 11 వేల ఎకరాల్లో నష్టం

### అధికారులు నివేదికను పంపాలి
### రుణమాఫీపై విమర్శించే నైతిక హక్కు బీఆర్ఎసకు లేదు
### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్, మార్చి 23 :** ఇటీవల కురిసిన వడగళ్ల వాన, ఈదురు గాలులకు రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లాల్లో 11 వేల ఎకరాల్లో పంటనష్టం జరిగినట్లు ప్రాథమిక నివేదిక వచ్చిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. ఇప్పటివరకు ప్రాథమిక అంచనా వేసిన వ్యవసాయశాఖ అధికారు లు.. గ్రామాల వారీగా సర్వేచేసి నివేదికలు ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. రైతులు కూడా అధికారులకు సహకరించాలని, వాస్తవ సమాచారాన్ని అధికారులకు ఇవ్వాలని ఆయన ఆదివారం ఒక ప్రకటనలో సూచించారు. కాగా, అధికారంలో ఉన్నప్పుడు రుణమాఫీ పథకాన్ని అస్తవ్యస్తంగా అమలుచేసి, రెండు పర్యాయాలు చేతులెత్తేసిన బీఆర్ఎస్ పార్టీకి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కులేదని మంత్రి తుమ్మల అన్నారు. రుణమాఫీ-2024 ప థకాన్ని పక్కాగా అమలు చేసి ఇతర రాష్ట్రాలకు దిక్సూచిలా నిలిస్తే.. అభినందించాల్సిందిపోయి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.

## వడగండ్ల వానతో రైతుకు తీరని నష్టం

### ఎకరాకు రూ.40 వేలు ఇచ్చి ఆదుకోవాలి : శ్రీనివాస్‌గౌడ్
### పాలమూరు జిల్లాలో దెబ్బతిన్న పంటల పరిశీలన

**మహబూబ్‌నగర్, మార్చి 23 :** అకాల వర్షాలకు పం టలు దెబ్బతినడంతో రైతులకు తీరని నష్టం చేకూరిందని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎకరాకు రూ.40 వేల చొప్పున పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణ ఆర్థిక సాయంగా రూ.10 వేలు అందించాలన్నారు. ఈదురుగాలులకు తోడు వడగండ్ల వర్షం పాలమూరు జిల్లాలో బీభత్సం సృష్టించింది. శనివారం అర్ధరాత్రి నుంచి ఆదివారం తెల్లవారుజాము వరకు మహబూబ్‌నగర్ మండలం చౌదర్‌పల్లి, జమిస్తాపూర్, కోడూరు, బొక్కలోనిపల్లి, హ న్వాడ మండలంలోని కొనగంటిపల్లి, నాయినోనిపల్లి, యారోన్‌పల్లి, సల్లోనిపల్లి, హన్వాడ, మూసాపేట మండలంతోపాటు భూత్పూర్, అడ్డాకులలో పెద్దఎత్తున వరి పంట నేలకొరిగింది. ఆదివారం శ్రీనివాస్‌గౌడ్ పలుచోట్ల క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. రైతులను పరామర్శించి, పంట నష్టం వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ విధానాల వల్ల తెలంగాణ రైతాంగం దిక్కుతోచని పరిస్థితి ఎదుర్కొం టున్నదని మండిపడ్డారు. వడగండ్ల వాన పడి పంటలు నష్టపోతే అధికారులు ఎక్కడున్నారు? ప్రశ్నించారు. కనీసం రైతులను ఓదార్చడా నికి ఎవరు రాలేదని మండిపడ్డారు. అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టం అంచనా వేయాలని డిమాండ్ చేశారు.




# జియో బంపర్ ఆఫర్..

## రీఛార్జ్ ప్లాన్‌లతోపాటు ఫ్రీ క్లౌడ్ స్టోరేజ్..

రిలయన్స్ జియో భారతదేశంలో టెలికాం రంగంలో కీలక సంస్థగా ఉంది. ఈ క్రమంలో 460 మిలియన్లకు పైగా వినియోగదారుల నెట్‌వర్క్‌తో, జియో ఇప్పటికీ దేశంలో అత్యధిక వినియోగదారులను కలిగి ఉంది. ఈ క్రమంలో వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని జియో తరచూ తన సేవలను, రీఛార్జ్ ప్లాన్‌లను ఎప్పటికప్పుడు ప్రవేశపెడుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా, జియో తన వినియోగదారుల కోసం ఒక కొత్త, క్రేజీ ఆఫర్‌ను ప్రకటించింది. జియో, రీఛార్జ్ ప్లాన్‌లతో పాటు ఉచిత AI క్లౌడ్ స్టోరేజ్‌ను కూడా అందిస్తోంది. ఈ నూతన ఆఫర్ స్మార్ట్‌ఫోన్ వినియోగదారులకు మంచి అవకాశమని నిపుణులు చెబుతున్నారు. ఎలాగంటే ప్రత్యేకంగా తక్కువ స్థాయి స్టోరేజ్ ఉన్న ఫోన్స్ ఉన్న వినియోగదారులకు ఇది ఎంతో ఉపయోగపడనుందని అంటున్నారు.

**అద్భుతమైన ఆఫర్**

జియో కొత్తగా ప్రవేశపెట్టిన ఈ AI క్లౌడ్ స్టోరేజ్ ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ కస్టమర్ల కోసం అందుబాటులో ఉంది. 2024లో జియో నిర్వహించిన AGM సందర్భంగా ఈ ఫీచర్‌ను అధికారికంగా ప్రకటించారు. జియో కొత్తగా అందిస్తున్న ఈ సేవ AI Everywhere for Everyone అనే పేరుతో వెలుగులోకి వచ్చింది. ఈ క్రమంలో వినియోగదారులు 100GB వరకు స్టోరేజ్‌ను పొందే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం దీనిని 50GB AI క్లౌడ్ స్టోరేజ్‌గా అందిస్తున్నారు.

**డేటాను సురక్షితంగా**

ఈ సేవ ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ రెండు ఖాతాలు కలిగి ఉన్న వినియోగదారులకు అందుబాటులో ఉంది. రీఛార్జ్ ప్లాన్‌లలో ఈ AI క్లౌడ్ స్టోరేజ్‌ను ఉచితంగా పొందగలిగే అవకాశం అందిస్తున్నారు. ఈ స్టోరేజ్ సేవ జియో వినియోగదారుల డేటాను సురక్షితంగా నిల్వ చేయడానికి ఉపయోగపడుతుంది. అలాగే వినియోగదారుల పరికరాల్లో ఉన్న నిల్వ పరిమితిని అధిగమించేందుకు సహాయపడుతుంది.

**రీఛార్జ్ ప్లాన్‌లతో ఉచిత AI క్లౌడ్ స్టోరేజ్**

ఇప్పుడు, జియో తన అనేక రీఛార్జ్ ప్లాన్‌లలో ఉచితంగా AI క్లౌడ్ స్టోరేజ్‌ను అందిస్తోంది. వినియోగదారులు దీనిని సద్వినియోగం చేసుకోవచ్చు. వారి ఆడియో, డాక్యుమెంట్‌లు, అప్లికేషన్ డేటా మొదలైన వాటిని ఈ క్లౌడ్ స్టోరేజ్‌లో నిల్వ చేసుకోవచ్చు. ప్రస్తుతం, 50%GB AI క్లౌడ్ స్టోరేజ్‌ను అందించే ప్లాన్‌లు ఉన్నాయి. ఈ ప్లాన్‌లు, 98 రోజుల, 90 రోజుల చెల్లుబాటుతో అద్భుతమైన ఆఫర్‌ను అందిస్తున్నాయి.

రూ. 999 రీఛార్జ్ ప్లాన్ 50GB AI క్లౌడ్ స్టోరేజ్‌తో పాటు 98 రోజుల చెల్లుబాటు

రూ. 899 రీఛార్జ్ ప్లాన్ 50GB AI క్లౌడ్ స్టోరేజ్‌తో 90 రోజుల చెల్లుబాటు

ఈ ప్లాన్‌ల ద్వారా వినియోగదారులు అంతర్జాల సేవలను అద్భుతంగా ఆస్వాదించవచ్చు. అలాగే భారీ స్మార్ట్‌ఫోన్ ఫైల్‌లను కూడా స్టోర్ చేసుకోవచ్చు.

**జియో ప్లాన్‌లలో ప్రత్యేక ఆఫర్‌లు**

రూ. 1299 రీఛార్జ్ ప్లాన్: ఈ ప్లాన్‌లో 50GB AI క్లౌడ్ స్టోరేజ్‌తో పాటు, నెట్‌ఫ్లిక్స్ సబ్‌స్క్రిప్షన్ కూడా పొందవచ్చు.

రూ. 1029 అమెజాన్ ప్రైమ్ ప్లాన్: ఈ ప్లాన్‌లో 50GB AI క్లౌడ్ స్టోరేజ్ ఉచితంగా అందుబాటులో ఉంటుంది.

# మళ్లీ 9 వేల లే ఆఫ్స్, ఇక మిగిలేది ఎవరు..

ప్రపంచం రోజుకు రోజుకు మారిపోతున్న నేపథ్యంలో ఉద్యోగ విభాగాల్లో కూడా అనేక మార్పులు వస్తున్నాయి. ఈ క్రమంలోనే అనేక కంపెనీలు లే ఆఫ్స్ ప్రకటిస్తున్నాయి. ప్రముఖ అగ్ర సంస్థలు కూడా ఉద్యోగులను తొలగించడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రముఖ టెక్ సంస్థ ఐబిఎం కూడా ఈ ఏడాది అమెరికాలో దాదాపు 9,000 ఉద్యోగాలను తగ్గించనున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో ఇక మిగిలేది ఎవరని పలువురు ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు.

**వీలైనంత ఎక్కువ మందిని**

ది రిజిస్టర్ నివేదిక ప్రకారం, ఈ తొలగింపులు ఐబిఎం క్లౌడ్ క్లాసిక్ యూనిట్ వంటి అనేక విభాగాలను ప్రభావితం చేస్తున్నాయని అంటున్నారు. ఇందులో దాదాపు 50% మంది ఉద్యోగులు ఈ మార్పులకు గురవుతున్నారని భావిస్తున్నారు. అయితే, పశ్చిమ దేశాలలో ఉద్యోగ నష్టాలు పెరుగుతున్నప్పటికీ, ఈ పునర్నిర్మాణం భారతదేశానికి అనుకూలంగా మారవచ్చని నిపుణులు అంటున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఐబిఎం తన ఉద్యోగులను ఇండియాకు మార్చుతుందని అంటున్నారు. ఈ క్రమంలో వీలైనంత ఎక్కువ మందిని భారతదేశానికి తరలించే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం.

**ఖర్చులు తక్కువగా**

ఐబిఎం ప్రస్తుతం యుఎస్ కంటే భారతదేశంలో ఎక్కువ ఉద్యోగ అవకాశాలను కలిగి ఉందని, ఉద్యోగం కోల్పోయిన ఒక యుఎస్ ఉద్యోగి కూడా పేర్కొన్నాడు. భారతదేశంలో ప్రతిభ సమృద్ధిగా ఉండటంతో పాటు, నిర్వహణ ఖర్చులు తక్కువగా ఉండటం వల్ల ఐబిఎం తన శ్రామిక శక్తిని భారతదేశం వైపు తిరిగి కేంద్రీకరించాలనే వ్యూహాన్ని అవలంబిస్తోందన్నారు. ఐబిఎం CEO అరవింద్ కృష్ణ కూడా ఈ విషయాన్ని గతంలో బహిరంగంగా చర్చించారు.

**అవకాశాలను పెంచే దిశగా**

ఈ క్రమంలో ఊహించిన విధంగా జరిగితే, భారతీయ టెక్ ఉద్యోగులు ముఖ్యంగా క్లౌడ్, మౌలిక సదుపాయాలు, సేల్స్, కన్సల్టింగ్ అనుభవం ఉన్నవారు మరిన్ని ఉద్యోగ అవకాశాలను పొందవచ్చు. ప్రధానంగా పశ్చిమ దేశాలలో తొలగించబడుతున్న వారు భారతదేశంలో అవకాశాలను పొందవచ్చు. ఐబిఎం ఇప్పటికే బెంగళూరు, హైదరాబాద్, పూణే, చెన్నై వంటి నగరాల్లో విస్తరించింది. ఇది భారతదేశంలో ఉద్యోగ అవకాశాలను పెంచే దిశగా కృషి చేస్తోందని నిపుణులు అంటున్నారు.

**భారతదేశంలో ఉద్యోగ అవకాశాలు**

ఈ మార్పులు భారతదేశంలో IT రంగానికి కొత్త అవకాశాలను తెచ్చే అవకాశం ఉంది. ఐబిఎం వంటి సంస్థలు భారతదేశంలో ఉన్న ప్రతిభను గుర్తించి, నైపుణ్యాలను ఉపయోగించుకోవడానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో, భారతీయ ఉద్యోగులు తమ నైపుణ్యాలను పెంచుకోవడం, కొత్త సాంకేతికతలను నేర్చుకోవడం ద్వారా ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవచ్చు. ఈ క్రమంలో క్లౌడ్ కంప్యూటింగ్, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ వంటి రంగాలలో నైపుణ్యాలు కలిగిన వ్యక్తులకు మంచి అవకాశాలు రానున్నాయి.

# ఎగుమతి సుంకం రద్దు

## తగ్గనున్న ఉల్లి ధరలు..

దేశంలో మధ్య తరగతి ప్రజలకు గుడ్ న్యూస్. త్వరలో ఉల్లి ధరలు మరింత తగ్గనున్నాయి. ఎందుకంటే ఉల్లి ధరలను అదుపులో ఉంచేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అయితే ఈ ఏడాది ఏప్రిల్ 1, 2025 నుంచి ఉల్లిపై 20 శాతం ఎగుమతి సుంకాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రకటించారు. కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు శనివారం సాయంత్రం ఈ మేరకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఉల్లిపై ఎగుమతి సుంకాన్ని "సున్నా"కి తగ్గించడంతో ధరలు మరింత తగ్గుతాయని వ్యాపార వర్గాలు భావిస్తున్నాయి.



**గత నిర్ణయాలు**

2023 డిసెంబర్‌లో దేశంలో ఉల్లి ధరలు సంక్షోభాన్ని ఎదుర్కొన్న సమయంలో, కేంద్ర ప్రభుత్వం ఉల్లి ఎగుమతిని పూర్తిగా నిషేధించింది. దీంతో, దేశీయ మార్కెట్లో ఉల్లి ధరలు మరింత పెరిగాయి. అయితే, 2024 మే నెలలో, కేంద్ర ప్రభుత్వం పునఃప్రారంభించిన ఎగుమతులను నియంత్రించినప్పటికీ, కనీస ఎగుమతి ధరను పెంచారు. ఆ క్రమంలో 40 శాతం ఎగుమతి సుంకాన్ని విధించారు. తర్వాత, 2024 సెప్టెంబర్ నెలలో, కనీస ఎగుమతి ధరను రద్దు చేస్తూ, 20 శాతం ఎగుమతి సుంకం విధించారు. ఈ నిర్ణయం, దేశంలో ఉల్లి ధరలను తగ్గించేందుకు, దేశీయ మార్కెట్లో సరఫరా పెరిగే అవకాశాన్ని కల్పించింది.

**ఉల్లి ఎగుమతి**

అయినప్పటికీ 2023-24 ఆర్థిక సంవత్సరంలో 17.17 లక్షల టన్నుల ఉల్లిని విదేశాలకు ఎగుమతి చేశారు. మరోవైపు 2024-25 ఆర్థిక సంవత్సరంలో (మార్చి 18 వరకు) 11.65 లక్షల టన్నుల ఉల్లి ఎగుమతి చేశారు. ప్రస్తుతానికి దేశీయ మార్కెట్‌లో ఉల్లి ధరలు గత సంవత్సరాల ఇదే కాలం కంటే ఎక్కువగా ఉన్నప్పటికీ, అఖిల భారత సగటు మోడల్ ధరలు 39 శాతం తగ్గినట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో, గత ఒక నెలలో అఖిల భారత సగటు రిటైల్ ధరలు 10 శాతం తగ్గినట్లు మార్కెట్ వర్గాలు తెలిపాయి.

**ఉల్లి మార్కెట్ మార్పులు**

ప్రభుత్వం నిర్ణయాల వల్ల, ఉల్లి మార్కెట్లో అనేక మార్పులు వచ్చాయి. 2024 సెప్టెంబర్ నుంచి నెల వారీ ఉల్లి ఎగుమతి పరిమాణం 72,000 టన్నుల నుంచి జనవరి 2025 నాటికి 1.85 లక్షల టన్నులకు పెరిగింది. ఈ ఎగుమతి వృద్ధి, ఉల్లి సరఫరాలో ఒక కీలక మార్పును సూచిస్తుంది. రైతులకు లాభదాయకమైన ధరలను నిర్ధారించడం, వినియోగదారులకు ధరలు అదుపులో ఉంచడం వంటివి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల ఫలితంగా మారుతున్నాయి.

**రానున్న రోజుల్లో**

ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం, రైతుల పట్ల సానుకూల దృక్కోణాన్ని ప్రతిబింబిస్తుంది. రైతులకు లాభదాయకమైన ధరలతోపాటు, వినియోగదారులకు కూడా ఉల్లి రేట్లు అదుపులో ఉంటాయి. రబీ పంటలు బాగా పండిన క్రమంలో ఈ ధరలు మరింత తగ్గుతాయని వ్యాపార వర్గాలు అంటున్నాయి. ముఖ్యంగా రిటైల్ ధరలు క్రమంగా తగ్గుతున్న నేపథ్యంలో ప్రజలు ఎక్కువ ఉల్లిని కొనుగోలు చేసే అవకాశం ఉంది ఇది మార్కెట్లో సరైన సరఫరా గమనాన్ని నెలకొల్పి, ప్రతి స్థాయిలోనూ మంచి ప్రభావాన్ని చూపిస్తుంది. ఈ నిర్ణయం దేశీయ, అంతర్జాతీయ ఉల్లి మార్కెట్‌లను ప్రభావితం చేస్తుంది. సరైన సరఫరా, ధరల నియంత్రణతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తుంది.

# గ్రామల్లో కంటే, మెట్రో నగరాల్లో ఆరోగ్య బీమాకు ఎక్కువ చెల్లింపు..




ప్రస్తుత కాలంలో ఆరోగ్య బీమా ప్రీమియం విలువలో అనూహ్య పెరుగుదల నమోదైంది. ఈ కారణంగా చాలా మంది తమ నగరవాసులు ప్రస్తుత పాలసీలను రద్దు చేసుకోవడానికి లేదా ఇతర బీమా సంస్థలకు మారడానికి ప్రయత్నస్తున్నారు. అయితే, ఈ పెరిగిన ప్రీమియం మొత్తం మీరు నివసించే నగరంపై కూడా ఆధారపడి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అంటే, మీరు మెట్రో నగరంలో నివసిస్తే, చిన్న పట్టణంలో ఉన్నవారి కంటే ఎక్కువ ప్రీమియం చెల్లించాల్సి వస్తుంది.

**ఖర్చులను బట్టి**

అవును మీరు విన్నది నిజమే. మీ ఆరోగ్య బీమా ప్రీమియంను నిర్ణయించే సమయంలో మీ వయస్సు, ఆరోగ్య పరిస్థితి లేదా భీమా పాలసీకి సంబంధించి మాత్రమే కాకుండా, మీ నివాస ప్రాంతం కూడా చాలా కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు అంటున్నారు. భీమా సంస్థలు భవిష్యత్తులో వచ్చే ఆరోగ్య సంరక్షణ ఖర్చుల అంచనాలు, క్లెయిమ్‌లు, వైద్య సేవల ఖర్చులను బట్టి ఈ ప్రీమియం మొత్తాన్ని నిర్ణయిస్తాయని అంటున్నారు. వీటిలో ఒక ముఖ్యమైన అంశం నివాస ప్రాంతం. నిపుణుల ప్రకారం, నగరం ఒక ప్రధాన అంశంగా ఉంటుంది.

**జోన్‌ల వర్గీకరణ**

భారతదేశంలో బీమా సంస్థలు అన్ని నగరాలను వేర్వేరు జోన్‌లుగా వర్గీకరిస్తాయి. ఈ జోన్‌ల వర్గీకరణ ఆధారంగా ఆరోగ్య బీమా ప్రీమియంను నిర్ణయిస్తారు. దీని ప్రకారం చూస్తే ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్ వంటి మెట్రో నగరాల్లో నివసించే వ్యక్తి, పల్లెటూరులో లేదా చిన్న పట్టణంలో ఉన్న వ్యక్తికంటే చాలా ఎక్కువ ప్రీమియం చెల్లించాల్సి వస్తుంది.

**భీమా సంస్థలు మూడు ప్రధాన జోన్‌లలో నగరాలను వర్గీకరణ**

జోన్ A (అత్యధిక ప్రీమియం): ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్ వంటి మెట్రో నగరాలు

జోన్ B: టైర్ 1, టైర్ 2 నగరాలు

జోన్ C (అత్యల్ప ప్రీమియం): టైర్-3 నగరాలు, గ్రామీణ ప్రాంతాలు

మెట్రో నగరాల్లో ఆరోగ్య ఖర్చులు ఎక్కువ

ఈ జోన్‌ల వర్గీకరణ ప్రకారం చూస్తే ఆరోగ్య బీమా ప్రీమియంను ప్రభావితం చేసే ప్రధాన కారణం ఏమిటంటే, మెట్రో నగరాల్లో వైద్య సేవలు ఖరీదైనవి, అలాగే క్లెయిమ్‌ల సంఖ్య కూడా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి మెట్రో నగరంలో నివసిస్తున్నప్పుడు, వైద్య సేవలకు ఎక్కువ ఖర్చు అవుతుంది. ముఖ్యంగా ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్స్ సహా ఇతర ఆరోగ్య సేవల కారణంగా ఇవి పెరుగుతాయి. అలాగే, మెట్రో నగరాల్లో ప్రజలందరికీ ఆరోగ్య సంరక్షణ సేవలు అందుబాటులో ఉన్నప్పటికీ, అవి ఎక్కువ ఖర్చు కారణంగా, ఆరోగ్య బీమా క్లెయిమ్‌లను ఎక్కువ చేస్తాయి. అందుకే మెట్రో నగరాల్లో ప్రీమియం ఎక్కువగా ఉంటుందని నిపుణులు అంటున్నారు.

**ప్రీమియంను పెంచే అవకాశాలు**

మెట్రో నగరాల్లో ఎక్కువ మంది ప్రజలు ఆరోగ్య సమస్యలతో బాధపడతారు. తద్వారా బీమా సంస్థలకు అదనపు రిస్క్ ఉంటుంది. ఈ రిస్క్‌ను పరిగణనలోకి తీసుకుంటూ, బీమా సంస్థలు అండర్‌రైటింగ్ కింద బీమా ప్రీమియంను పెంచే అవకాశాలు ఉంటాయి. అండర్‌రైటింగ్ అనేది, ఏదైనా పాలసీకి సంబంధించిన ప్రమాదాలను అంచనా వేసే ప్రక్రియ. ఈ క్రమంలో పెద్ద నగరాలలో దీనికి ఎక్కువ ఖరీదవుతుంది, కాబట్టి ప్రీమియం కూడా ఎక్కువవుతుంది.

# మాట నిలుపుకొన్న కేటీఆర్

## సొంత ఖర్చుతో అభిమానికి టీస్టాల్ ఏర్పాటు

## సిరిసిల్లలో స్వయంగా ప్రారంభించిన కేటీఆర్

**సిరిసిల్ల టౌన్, మార్చి 23:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఓ అభిమానికి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. తన సొంత ఖర్చులతో టీస్టాల్‌ను ఏర్పాటు చేసిన ఆయన ఆదివారం స్వయంగా ప్రారంభించారు. దీంతో ఆ అభిమాని కుటుంబానికి అవధులే లేవు. జిల్లా కేంద్రమైన సిరిసిల్ల పట్టణంలోని బతుకమ్మ ఘాట్ వద్ద కొంతకాలంగా కేటీఆర్ అభిమాని అయిన బత్తుల శ్రీనివాస్ టీస్టాల్ నిర్వహిస్తున్నాడు. తెలంగాణ ఉద్యమంలో కూడా ఆయన పాల్గొన్నాడు. కేటీఆర్‌పై ఉన్న అభిమానంతో హెూటల్‌కు 'కేటీఆర్ టీస్టాల్' అని పేరుతోపాటు కేటీఆర్ ఫొటోల ఫ్లెక్సీతో హెూటల్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు.

కేటీఆర్ ఫొటో ఉన్నదన్న కారణంతో ట్రేడ్ లైసెన్సు లేదన్న సాకుతో ఇటీవల మున్సిపల్ అధికారులు హెూటల్‌ను క్రేన్‌తో అక్కడి నుంచి తొలగించారు. దీంతో టీస్టాల్‌తో బతికే శ్రీనివాస్ కుటుంబానికి ఆధారం పోయింది. శ్రీనివాస్ హెూటల్‌ను తొలగించిన సమాచారం తెలుసుకున్న కేటీఆర్ వారితో ఫోన్‌లో మాట్లాడి ధైర్యం కల్పించారు. సిరిసిల్ల పర్యటనకు వచ్చిన సందర్భంలో కేటీఆర్‌ను బాధిత శ్రీనివాస్ కుటుంబసభ్యులు కలవగా తన సొంత ఖర్చులతో టీస్టాల్‌ను ఏర్పాటు చేయిస్తానని బాధిత కుటుంబానికి కేటీఆర్ హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం స్థానిక గాంధీచౌరస్తాలో నూతన హంగులతో తన సొంత ఖర్చులతో ఏర్పాటుచేసిన టీస్టాల్‌ను ఆదివారం ఎమ్మెల్సీ రమణతో కలిసి కేటీఆర్ ప్రారంభించారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

**చందుర్తి, మార్చి 23 :** వడగళ్లతో పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ఎలాం టి ఆందోళన చెందవద్దని వేములవాడ ఎమ్మెల్యే ప్రభు త్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం దేవుని తండా పరిధిలో శని వారం వడగళ్ళ వర్షంతో దెబ్బతిన్న పంట పొలాలను ఆదివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిధిలో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకుంటామన్నారు. కొన్ని ప్రాంతాల్లో 30 శాతం, కొన్ని ప్రాంతాల్లో 50 శాతం పంట నష్టం వాటిల్లిందన్నారు. పంట నష్ట సమాచారం రాగానే కలెక్టర్‌తో మాట్లాడి సంబంధిత అధికారులకు తెలియజేశామన్నారు. కోతకు వచ్చిన పంట పొలాలు నష్టపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం పక్షాన రైతాంగాన్ని ఆదుకుంటామన్నారు. అసెంబ్లీలో కూడా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు చెప్పా మన్నారు. నష్టపోయిన రైతుల పూర్తి వివరాలు ప్రభుత్వానికి అందిస్తే ఎకరానికి రూ పది వేల ఆర్థిక సహాయం అందించే బాధ్య త ప్రభుత్వం తీసుకుంటుంద న్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతును రాజుగా చేస్తుందన్నారు. ఇప్పటికే రెండు లక్షల రుణమాఫీ చేసామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పంట బీమా సౌక ర్యాన్ని కల్పించడానికి కృషి చేస్తు న్నారని పేర్కొన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకుం టామనిమన్నారు. ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ తిరు పతి, మండల కాంగ్రెస్ నాయకులు రామస్వామి, కు మార్, ఉన్నారు.



## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

స్వర్ణోత్సవ వేడుకలు



**కోరుట్ల, జనతా న్యూస్ :** జగిత్యాల జిల్లా కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1973–75 ఇంటర్మీడియట్ చదివి, నేటికీ 50 సంవత్సరాలు అయినా సందర్భంగా కోరుట్ల పట్టణంలోని సీఎంఆర్ గార్డెన్ లో ఆనాటి విద్యార్థులు అందరూ కలుస్తున్నారు. ఈ స్వర్ణోత్సవ వేడుకలను సహాధ్యాయులందరి కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడిపారు.

ఆ నాటి సహాధ్యాయులందరి కుటుంబ సభ్యుల పరిచయం , పెద్దలకు గురువులకు, సన్మాన సత్కారాలు , వదిలి వెళ్ళిన మిత్రుల జ్ఞాపకాలు , ఆటలు , పిల్లలతో పాటలు. ఇలా అనేక కార్యక్రమాలు రోజంతా నిర్వహించి ఆనందంగా గడిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు, ఎక్కడికి వెళ్లకుండా, ఒకే చోట కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు .ఈ వేడుకల్లో తులసి కృష్ణమూర్తి,మేడి కిషన్, చత్రపతి, బర్ల సాయన్న, వనతడుపుల మురళి, ఉయ్యాల నరసయ్య, చెన్న విశ్వనాథం, పుప్పాల ప్రభాకర్, అశోక్, లతోపాటు ఆనాటి ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థులు ,విద్యార్థినీలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతికి ప్రతీకగా నిలిచిన అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ "ఆరోహన్" వార్షికోత్సవ వేడుకలు



**కరీంనగర్, జనతా న్యూస్:** విద్యార్థులకు నైతిక విలువలతో పాటు సామాజిక అవగాహన చాలా అవసరం అని మరియు వీటితో విజయాన్ని పరిపూర్ణంగా సాధించడమే కాకుండా సమాజంలో వ్యాప్తి చెందుతుందని ప్రముఖ రచయిత & ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కెప్టెన్ డాక్టర్ బి మధుసూదన్ రెడ్డి అన్నారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తో కలిసి స్థానిక రేకుర్తిలోని ఒక ప్రైవేటు వేడుక మందిరంలో అట్టహాసంగా నిర్వహింపబడిన అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ "ఆరోహన్" వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమాలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో ముందంజలో ఉండడమే కాకుండా సమాజంలో జరుగుతున్నటువంటి పలు విషయాలను సమగ్రంగా తెలుసుకొని సమాజం పట్ల పూర్తి అవగాహనను కలిగి ఉండాలని చెప్పారు. ముఖ్యంగా నేడు సమాజంలో సాంకేతిక పరంగా అనేక విప్లవాలు చోటు చేసుకుంటున్నయని ఈ విప్లవాల పట్ల చాలా జాగ్రత్త వ్యవహరిస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో అమలు చేస్తున్న విద్యా విధానాలు చాలా మార్గదర్శకమని నరేందర్ రెడ్డి ని ప్రశంసించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించి, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ముందుకు పయనియంచాలని సూచిస్తూ అల్ఫోర్స్ విద్యాసంస్థలు గత 30 సంవత్సరాలుగా విద్యారంగానికి ఎనలేని సేవలు చేస్తూ సంచలనాత్మక ఫలితాలను నమోదు చేయడం చాలా గొప్ప విషయమని చెప్పారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న విషయాలను విద్యార్థులు ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ పట్టు సాధించాలని సూచించారు. వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్వహించినటువంటి పలు ప్రతిభ పాటవ పోటీలలో మరియు క్రీడా పోటీలలో అత్యుత్తమ నైపుణ్యాన్ని ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ప్రదేశించినటువంటి పలు నాటికలు, నృత్యాలు & పాటలు చాలా అలరింప చేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## యువత భగత్ సింగ్ అడుగుజాడల్లో పయనించాలి

కాంగ్రెస్ నాయకుడు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, జనతా న్యూస్:** యువత భగత్ సింగ్ అడుగుజాడల్లో పయనించాలని కాంగ్రెస్ నాయకుడు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ 94 వ వర్ధంతి వేడుకలు కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రజలకు వాక్ స్వాతంత్రమే కాకుండా, ఆర్థిక సామాజిక రాజకీయ స్వాతంత్ర్యంతో కూడిన సమానత్వం రావాలని భగత్ సింగ్ కోరుకున్నాడన్నారు. ఆయన రచనలు నేటి యువతరం అధ్యయనం చేయాలని పేర్కొన్నారు.స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న రాజగురు, సుఖదేవ్ లాంటి యువతరాన్ని స్ఫూర్తిగా తీసుకొని యువత అవినీతి రహితమైన రాజకీయాల్లోకి రావాలన్నారు.

# ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు

**రాష్ట్రవ్యాప్తంగా రవాణా కార్యాలయాల్లో ట్రాఫిక్ అవగాహన పార్కులు**

**నూతన స్క్రాప్ పాలసీ ద్వారా రాయితీలు**

**కాలుష్య నివారణకు ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీ**

**రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



**తిమ్మాపూర్, జనతా న్యూస్ :** రాష్ట్రంలో ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని, నూతన స్క్రాప్ పాలసీ, ఎలక్ట్రిక్ వెహికల్ విధానం, ట్రాఫిక్ అవగాహన పార్కుల నిర్మాణం వంటివి ఇందులో భాగమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తిమ్మాపూర్ లోని రవాణా శాఖ కార్యాలయ ప్రాంగణంలో జువ్వాడి చొక్కారావు ట్రాఫిక్ అవగాహన పార్కును మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఇక్కడ రూ. 8 కోట్లతో నిర్మించనున్న ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని రవాణా కార్యాలయాల్లో ట్రాఫిక్ అవగాహన పార్కులను ఏర్పాటు చేయనున్నామని అన్నారు. ఈ పార్కుల వల్ల విద్యార్థులు ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుకొని భవిష్యత్తులో ప్రమాదాల బారిన పడకుండా ఉంటారని అన్నారు. ఏఐ టెక్నాలజీ ద్వారా వాహనాల ఫిట్నెస్ ను నిర్ధారించేందుకు గాను ఆటోమేటెడ్ టెస్టింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మొట్టమొదటిగా కరీంనగర్ లోనే ఈ ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ నిర్మాణానికి ప్రారంభోత్సవం జరిగిందని అన్నారు. నూతన స్క్రాప్ పాలసీ విధానం ద్వారా 15 సంవత్సరాలు దాటిన వాహనాల స్థానంలో కొత్త వాహనాలు కొనుగోలు చేస్తే రాయితీ ఇస్తామని తెలిపారు. కాలుష్య నివారణకు దేశంలోనే మొదటిసారిగా ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీని తీసుకొచ్చామని అన్నారు. ఈ విధానం ద్వారా ప్రభుత్వానికి రూ. 142 కోట్ల నష్టం వచ్చిందని, అయినప్పటికీ రాష్ట్రంలో కాలుష్య నివారణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రవాణా శాఖలో ఏఎంవిఐ పోస్టులు భర్తీ చేశామని అన్నారు. ప్రజలను ప్రమాదాల నుండి రక్షించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అయినప్పటికీ ప్రజల్లోనూ ట్రాఫిక్ రూల్స్ పట్ల అవగాహన ఉండాలని, అందరూ నిబంధనలను పాటించాలని, తద్వారా ప్రమాదాల నివారించవచ్చని అన్నారు.

మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ తిమ్మాపూర్ లోని ట్రాఫిక్ పార్క్ విద్యార్థులందరూ సందర్శించి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రతి పాఠశాల విద్యార్థి ఈ పార్కును సందర్శించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణలో ప్రమాదాల నివారణకు ప్రభుత్వం అనేక రోడ్డు భద్రతా చర్యలను తీసుకుంటున్నదని గుర్తు చేశారు.

రవాణా శాఖ కమిషనర్ సురేంద్రమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం రవాణా శాఖకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా ట్రాఫిక్ అవగాహన పార్కులు, ఆటోమేటెడ్ టెస్టింగ్ మిషన్లను నిర్మిస్తోందని అన్నారు. ఏఎంవిఐ పోస్టులు, ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్ పోస్టులను ఇదివరకే భర్తీ చేసిందని తెలిపారు. కాలుష్య నివారణకు ఎలక్ట్రిక్ వెహికల్ పాలసీని ప్రవేశపెట్టిందని అన్నారు. జిల్లాలో రోడ్ సేఫ్టీ క్లబ్బులను ప్రారంభించి ఎన్జీవోలు, వాలంటీర్ల ద్వారా విద్యార్థులకు రోడ్ సేఫ్టీ విధానంపై అవగాహన కల్పిస్తామని అన్నారు.

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఇప్పటికే 15 స్కూళ్లకు చెందిన విద్యార్థులు ట్రాఫిక్ అవగాహన పార్కును సందర్శించారని తెలిపారు. తదుపరి విద్యా సంవత్సరంలో అన్ని పాఠశాలలకు చెందిన విద్యార్థులను ఈ పార్కు సందర్శించేలా చూస్తామని అన్నారు. పాత వెహికల్ ఫిట్నెస్ క్షుణ్ణంగా పరీక్షించేందుకు నూతన టెక్నాలజీ తో ప్రవేశపెట్టిన ఆటోమేటెడ్ టెస్టింగ్ మిషన్లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. తిమ్మాపూర్ లో ఏర్పాటు చేయబోయే ఈ టెస్టింగ్ మిషన్ ను ద్వారా ప్రమాదాలను నివారించే అవకాశం ఉందని అన్నారు.

పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ మానవ తప్పిదాల వల్లే 90 శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించకపోవడం వల్ల ఈ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. పిల్లలు విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉంటే భవిష్యత్తులో ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. ట్రాఫిక్ పార్కులు అందుకు ఉపయోగపడతాయని అన్నారు. ఈ సందర్భంగా రవాణా శాఖ, రాపిడో సంస్థ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విద్యార్థులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. అంతకుముందు ట్రాఫిక్ పార్క్ ను సందర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ ఇక్కడ ట్రాఫిక్ అవగాహనకు ఏర్పాటు చేసిన పాము నిచ్చెన ఆటను ఆడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, సంయుక్త ట్రాన్స్పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్, అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, జిల్లా రవాణా కమిషనర్ పురుషోత్తం, డిటిఓ చక్రవర్తి, ఆఫ్రిన్ సిద్దిఖీ, రోడ్లు భవనాల శాఖ ఎస్ఇ మహేశ్వర్, ఆర్డీవో మహేశ్వర్ పాల్గొన్నారు.





# వేసవి కాలం దృష్ట్యా గ్రామాల్లో తాగు నీటి సమస్య రావద్దు



**దామర గ్రామానికి ధర్మసాగర్ నుండి నీళ్ళు అందించడానికి పైప్ లైన్ కోసం తక్షణమే 20 లక్షల రూపాయలు మంజూరు**

**మండల ,జిల్లా అధికారులు సమన్వయం చేసుకొని సమస్య పరిష్కారానికి చొరవ చూపాలి**

**హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి పై సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్**

**కరీంనగర్, జనతా న్యూస్:** హుస్నాబాద్ నియోజకవర్గంలోని మూడు జిల్లాల్లో ఉన్న ఏడు మండలాల్లో వేసవి కాలం దృష్ట్యా తాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సిద్దిపేట, కరీంనగర్ , హనుమకొండ జిల్లాల అడిషనల్ కలెక్టర్ లు ,జిల్లా, మండల స్థాయి అధికారులు ,పంచాయతీ సెక్రటరీ లతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాల్లో తాగు నీటితో పాటు ఇతర ఏ సమస్యలు వచ్చిన అధికారుల దృష్టికి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. సమస్య నా దృష్టికి తీసుకురాకుండా అధికారులు సమస్య పరిష్కారం చేయకుండా ప్రజలు ఇబ్బందులు పడితే అధికారులదే బాధ్యత అని హెచ్చరించారు.గ్రామాల్లో తాత్కాలిక బావులు ,బోర్లను తీసుకొని పైప్ లైన్ మోటార్లు బిగించి నీటి సదుపాయం కల్పించాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల్లోనీ ఏ ఏ గ్రామంలో ఏ సమస్యలు ఉన్నాయని మంచి నీటి సమస్యలు కాకుండా రోడ్లు ఇతర ఏ సమస్యలు ఉన్నా ఆరా తీశారు. గ్రామాల్లో ఉన్న సమస్యల పై ఇప్పటికే ఉన్న ప్రొసీడింగ్స్ ను మూడు రోజుల్లో క్లియర్ చేస్తామని తరువాత సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఎల్కతుర్తి మండలం ధామర గ్రామంలో మంచి నీటి కి ఇబ్బందులు ఉండడం ధర్మసాగర్ నుండి దామర పైప్ లైన్ వేయడానికి మంత్రి పొన్నం ప్రభాకర్ తక్షణమే 20 లక్షలు మంజూరు చేశారు. RWS సమస్యల పై టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమస్య పై పిర్యాదు చేయాలన్నారు. నవాబ్ పేట లో వాగులో ఉన్న బావి నుండి పైప్ లైన్ కోసం నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో పంచాయతీ సెక్రటరీ, మండల అధికారులు ,జిల్లా అధికారులు ,AE, DE,EE,SC లందరూ సమన్వయం చేసుకోవాలని సూచించారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు అయ్యాయని ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని ఆదేశించారు. ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇళ్లు రావాలన్నారు. ఇళ్లు లేని పేదలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని ఇందులో రాజకీయ ప్రభావం ఉండదన్నారు. త్వరలోనే లబ్దిదారుల ఎంపిక పూర్తి చేసి ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా వారికి సహకరించాలని సూచించారు.

ఉగాది నుండి రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. లబ్దిదారులకు కచ్చితంగా సన్న బియ్యం పంపిణీ చేయాలని ,దొడ్డు బియ్యం కలపడం ,ఇప్పటికే ఉన్న దొడ్డు బియ్యం ఇవ్వడం లాంటివి చేయవద్దని సూచించారు.కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియకు ఎంపిక ప్రాసెస్ వేగంగా పూర్తి చేయాలని సూచించారు. హుస్నాబాద్ నియోజకవర్గం ఉన్న మూడు జిల్లాల పరిధిలో రేషన్ కార్డుల లబ్దిదారుల ఎంపికకు మీ సేవ ,ప్రజా పాలన ద్వారా గ్రామ సభల్లో వచ్చిన అప్లికేషన్ లలో అర్హుల ఎంపిక పూర్తి చేయగానే రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని తెలిపారు.వరి ధాన్యం కొనుగోలు విషయంలో అధికారులు రైతులకు ఇబ్బందులు లేకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు సమన్వయం చేసుకొని కొనుగోలు ప్రక్రియ జరగాలి. అధిక తూకం చేస్తే చర్యలు ఉంటాయి. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద వాటర్ , లైటింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుడానికి ప్రతిష్టాత్మకంగా తీసుకొస్తున్న రాజీవ్ యువ వికాసం గ్రామ స్థాయి వరకు వెళ్ళలిం ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ లకు అర్హులైన వారికి కుల వృత్తులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి 50 వేల నుండి 4 లక్షల వరకు ఆర్థిక సహాయం చేయడానికి ఇప్పటికే అప్లికేషన్లు ప్రారంభం అయ్యాయి.దీనిని గ్రామాల్లో పెద్ద ఎత్తున ఉపయోగించుకునేల అవగాహన కల్పించాలనీ సూచించారు. నియోజకవర్గంలో ఉన్న ఈజీఎస్ పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రైతు రుణమాఫీ ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 కి గ్యాస్ ,సన్న వడ్లకు బోనస్ అందిస్తున్నామని తెలిపారు. ఒక హుస్నాబాద్ నియోజకవర్గంలోని 250 కోట్ల రూపాయలు రుణమాఫీ జరిగిందన్నారు.

సమీక్ష సమావేశంలో కరీంనగర్ , సిద్దిపేట ,హనుమకొండ, మూడు జిల్లాల అడిషనల్ కలెక్టర్లు ,మండల అధికారులు ,హుస్నాబాద్ అన్ని గ్రామాల పంచాయతీ సెక్రటరీ లు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో భక్తుల కోలాహలం

## ధర్మదర్శనానికి మూడు గంటలు, స్పెషల్ దర్శనానికి గంట సమయం.. సండే ఆలయ ఖజానాకు రూ.49.28 లక్షల ఆదాయం

**యాదగిరిగుట్ట జనతా న్యూస్: :** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరిసింహస్వామి క్షేత్రానికి ఆదివారం భక్తులు క్యూ కట్టారు. సండే హాలిడే కావడంతో రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఆలయ పరిసరాల్లో ఎక్కడ చూసినా భక్తుల సందడే కనిపించింది. రద్దీ కారణంగా స్వామివారి ధర్మదర్శనానికి మూడు గంటలు, స్పెషల్ దర్శనానికి గంట సమయం పట్టిందని భక్తులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో కొండ కిందా, పైనా భక్తుల కోలాహలమే దర్శనమిచ్చింది. కల్యాణకట్ట, లక్ష్మీపుష్కరిణి, పార్కింగ్ ఏరియా, బస్ బే, దర్శన, ప్రసాద క్యూలైన్లు, ప్రధానాలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారాయి. మరోవైపు ఆలయంలో నిత్య పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఉదయం సుప్రభాతంతో మొదలై రాత్రి పవళింపు సేవతో ముగిశాయి. భక్తులు జరిపించిన పూజలు, నిత్య కైంకర్యాల ద్వారా ఆదివారం ఆలయానికి రూ.49,28,666 ఆదాయం సమకూరింది. అత్యధికంగా ప్రసాద విక్రయం ద్వారా రూ.19,04,650, కొండపైకి వాహనాల ప్రవేశంతో రూ.7,04,500, వీఐపీ దర్శనాలతో రూ.8.10 లక్షలు, బ్రేక్ దర్శనాల ద్వారా రూ.3,78,900 ఇన్ కమ్ వచ్చినట్లు ఆలయ ఆఫీసర్లు తెలిపారు







# ఒకే దేశము ఒకే ఎన్నిక కార్యాశాల

**మోట కొండూరు, జనతా న్యూస్: :** మోటకొండూర్ మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ ఒకే దేశం ఒకే ఎన్నిక కన్వీనర్ లిపల్లా జితేందర్ రెడ్డి మండల అధ్యక్షులు యేల్లంల శ్రీధర్ రెడ్డి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ జమిలి ఎన్నికల అభిప్రాయ సేకరణ కోసం మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింధ్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జమిలి ఎన్నికలతో దేశం మరింత అభివృద్ధి పదం లో ముందుకు పోతుంది అని రచ్చ శ్రీనివాస్ అన్నారు. మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో 2023 సెప్టెంబర్ 2న జమిలి ఎన్నికలపై ఉన్నత స్థాయి కమిటీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. లోకసభ, రాష్ట్ర శాసనసభలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించే సాధ్యాసాధ్యాలను పరిశీలించడం దీని ప్రధాన లక్ష్యం. ఈ కమిటీ విస్తృతమైన ప్రజా, రాజకీయ అభిప్రాయాన్ని కోరింది. కమిటీ పరిశీలనలు, రాజ్యాంగ సవరణల కోసం దాని సిఫార్సులతోపాటు పాలన, వనరులు, ప్రజల మనోగతాలపై జమిలి ఎన్నికల ప్రభావ అంచనాలపై ఈ నివేదిక వివరణాత్మక సమీక్షను అందిస్తుంది. కమిటీకి 21,500కు పైగా సూచనలు రాగా.. వాటిలో 80 శాతం జమిలి ఎన్నికలకు అనుకూలంగా ఉన్నాయి. దేశం నలుమూలల నుంచి సూచనలు వచ్చాయి. 47 రాజకీయ పార్టీలు అభిప్రాయాలను తెలిపాయి. వీటిలో 32 పార్టీలు ఏకకాల ఎన్నికలకు మద్దతు తెలిపాయి. వనరులను తగిన విధంగా వినియోగించుకోగలగడం, సామాజిక సామరస్యం వంటి ప్రయోజనాలను ఇవి పేర్కొన్నాయి. ప్రజాస్వామ్య వ్యతిరేక ప్రభావాలు, ప్రాంతీయ పార్టీలను పక్కన పెట్టడంపై 15 పార్టీలు ఆందోళన వ్యక్తం చేశాయి. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తులు, మాజీ ఎన్నికల కమిషనర్లు, న్యాయనిపుణులతో కమిటీ సంప్రదింపులు జరిపింది. ఏకకాల ఎన్నికల భావనను వారిలో ఎక్కువ మంది సమర్థించారు. వనరుల వృథా, తరచూ ఎన్నికల వల్ల కలిగే సామాజిక-ఆర్థిక అంతరాయాలను వారు ప్రధానంగా పేర్కొన్నారు. సీఐఐ, ఫిక్కీ, అసోచామ్ వంటి వ్యాపార సంస్థలు ఈ ప్రతిపాదనను సమర్థించాయి. తరచూ ఎన్నికల వల్ల కలిగే అంతరాయాలు, ఖర్చులను తగ్గించుకోవడం ద్వారా ఆర్థిక స్థిరత్వంపై సానుకూల ప్రభావాన్ని అవి ప్రముఖంగా పేర్కొన్నాయి. లోక్ సభ, రాష్ట్రాల శాసన సభలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా భారత రాజ్యాంగంలోని అధికరణలు 82ఎ, 324ఎ లకు సవరణలు చేయాలని కమిటీ ప్రతిపాదించింది. ఏకకాల ఎన్నికలను రెండు దశల్లో నిర్వహించాలని కమిటీ సిఫార్సు చేసింది: లోకసభ, శాసనసభ ఎన్నికలను ఒకేసారి నిర్వహించడం. లోకసభ, రాష్ట్రాల శాసనసభ ఎన్నికలు జరిగిన 100 రోజుల్లోగా.. పురపాలక సంఘాలు, పంచాయతీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం. ప్రభుత్వంలోని మూడు అంచెలకూ ఒకే ఓటరు జాబితా, ఒకే ఈపీఐసీని రూపొందించాలని సిఫార్సు చేసింది. ఇది ఒకటి కన్నా ఎక్కువ చోట్ల ఓట్లుండడాన్నీ, తప్పులనూ తగ్గించడం ద్వారా ఓటరు హక్కులను పరిరక్షిస్తుంది. తరచూ ఎన్నికలు జరగడం వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలపై ఆందోళన ప్రజల సూచనల్లో వ్యక్తమైంది. ఓటరు అలసట, పాలన పరమైన అంతరాయాల వంటి ఆందోళనలను ప్రజలు వెలిబుచ్చారు. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం ద్వారా వీటిని తగ్గించవచ్చని భావిస్తున్నారు. జిల్లా ఉపాధ్యక్షులు పొన్నాల చంద్రశేఖర్ రెడ్డి గారు జిల్లా కార్యవర్గ సభ్యులు చిర్ర రవీందర్ ,జోరుక ఎల్లేష్, గాజుల బాలరాజు, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పాశం కృష్ణారెడ్డి, జిల్లా SC మోర్చా ప్రధాన కార్యదర్శి బైరపాక స్వామి, మండల నాయకులు నాగరాజు, బాల్ద నరసింహ, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు తొడిగల సురేందర్ రెడ్డి, భారతీయ జనతా యువమోర్చా మండల అధ్యక్షుడు భూమండ్ల సతీష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ శనిగరం ప్రదీప్, భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలు చాడ రజిత రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు చాడ కొండల్ రెడ్డి, పైళ్ళ వెంకటరెడ్డి, బూత్ అధ్యక్షులు నుచ్చు క్రాంతి కుమార్, పూర్మ తిరుమల్, గడ్డం తిరుమల్ రెడ్డి, మల్లం కృష్ణ, జీవిలికపల్లి శ్రీను, సొప్పరి సాయికుమార్, గాజుల బంగారి, పార్టీ నాయకులు గుర్రం అంజిరెడ్డి, భూమండ్ల మురళి, యాస కృష్ణారెడ్డి, చిలుముల శంకర్ రెడ్డి, వాకిటి అనిల్ రెడ్డి, సుల్తాన్ సతీష్, కొత్తపేట స్వామి, తొడిగల నరేందర్ రెడ్డి, మాటూరి వెంకటేష్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉప్పల్ బగాయత్ కాలబైరవ స్వామి సన్నిధిలో ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, సుధీర్ రెడ్డి





**ఉప్పల్ భగాయత్, జనతా న్యూస్: :** ఉప్పల్ హెచ్ఎండిఏ భగాయిత్ లో కొలువుదీరిన శ్రీ స్వయంభు కాలభైరవ స్వామి దేవాలయంలో జరిగిన పూజ కార్యక్రమాలకు ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హాజరై మొక్కులు తీర్చుకున్నారు. సందర్భంగా నిర్వహించిన హెూమము, అభిషేకము, విశేష పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమములో ప ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఎల్.బీ. నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు కార్యకర్తలు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కృషి ఐటిఐ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

భువనగిరి, జనతా న్యూస్: : కృషి ఐటిఐ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం రేణుక ఎల్లమ్మ తల్లి టెంపుల్ దగ్గర ఎస్వీ కన్వెన్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళనం చాలా ఘనంగా జరుపుకున్నారు. 2010-2012 బ్యాచ్ విద్యార్థులు రీ యూనియన్ ప్రోగ్రాంను ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా ఆత్మీయంగా పుష్కరకాలం గా కోర్సు పూర్తి చేసి జీవితంలో సక్సెస్ సాధించిన విద్యార్థులను ఉద్దేశించి కృషీ ఐటిఐ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి పుష్కరకాలంలో అందరూ జేఎల్ఎం, డిఫెన్స్ ఆర్మీ, నావి లలో మరియు సెల్ఫ్ ఫైనాన్స్ సంస్థలలో, దేశ విదేశాలలో కృషి ఐటిఐ లో కోర్సు పూర్తి చేసిన వెంటనే ఎంతో విజయవంతంగా గవర్నమెంట్ సంస్థలలో విధులు నిర్వహిస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కృషి ఐటిఐ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ పౌ0డర్ దరిపల్లి అనంతరాములు గారు స్థాపించిన సంవత్సరం నుండి ఎదుర్కొన్న ఒడిదుడుకులను వివరించారు. కృషి ఐటిఐ స్థాపించి 1981 నుండి 2025 వరకు ఎంతోమందికి గవర్నమెంట్ మరియు ప్రైవేట్ సంస్థలలో మరియు దేశ విదేశాలలో ఉద్యోగాలు సాధిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి పూర్వ అధ్యాపకులు మోహన్ రెడ్డి, పాండురంగం, అశోక్, దేవేందర్ పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. తదనంతరం విద్యార్థుల ఆటపాటలతో రోజంతా ఎంతో ఉత్సాహంగా గడిపారు. ఇలాంటి రోజులు మళ్లీ రావని పుష్కరకాలంగా కలిసి మెలిసి చదువుకున్న వారి యొక్క అనుభవాలను. నెమరు వేసుకున్నారు. తదనంతరం విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలు ఆహుతులను ఎంతో అలరించాయి.



# ఆర్యవైశ్య సంక్షేమం కోసం కార్యక్రమాలు చేపట్టాలి

### రాష్ట్ర నాయకుడు కోటగిరి దైవాధీనం

నకిరేకల్, మార్చి 23: ఆర్యవైశ్య సంఘాలకు ఎన్నికైన నూతన పాలక మండలి సభ్యులు ఆర్యవైశ్య సంక్షేమం కోసం కార్యక్రమాలు చేపట్టి అందరి మన్ననలు పొందాలని ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు కోటగిరి దైవధీనం సూచించారు ఆదివారం నాడు స్థానిక ఆర్యవైశ్య సంఘ భవనములో తక్షణ మాజీ అధ్యక్షులు బ్రహ్మదేవర రామ్మోహన్, వీర్లపాటి నరసింహారావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన ఎన్నికల అధికారిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రాజీవ్ ఇక యువ వికాసం పథకంలో అగ్రవర్ణాలకు చెందిన అర్హులైన నిరుద్యోగ యువకులకు కూడా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. భారీ సంఖ్యలో ఆర్యవైశ్యులు హాజరైన సమావేశంలో ప్రధాన కార్యదర్శి లక్ష్మిశెట్టి శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్గొండ శ్రీనివాస్ ల పర్యవేక్షణలో ఎన్నికలు శుహృద్భావ వాతావరణంలో ఏకగ్రీవంగా జరిగాయి. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా గజ్జల రామకృష్ణ పట్టణ అధ్యక్షునిగా వీరవెల్లి రఘునాథ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ యాదగిరి శివాలయం చైర్మన్ ఉప్పల రమేష్ వైశ్య సంఘం నాయకులు మంచుకొండ సోమన్న మురారి శెట్టి కృష్ణమూర్తి వీర్లపాటి జానయ్య బ్రహ్మదేవర రమేష్ భువనగిరి వెంకన్న రేపాల సతీష్ పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు

# సన్‌రైజర్స్.. అదిరిపోయే బోణీ

**ఇషాన్ సూపర్ సెంచరీ**

**సన్‌రైజర్స్ హైదరాబాద్ 286-6**

**రాజస్థాన్‌పై భారీ విజయం**

**స్టేడియం అటెండెన్స్ 32,470**





**ప్లే విత్ ఫైర్'..ఈ ఐపీఎల్ సీజన్‌లో సన్‌రైజర్స్‌హైదరాబాద్ స్లోగన్! ఫైర్ కాదురా బాబు ఇది వైల్డ్‌ఫైర్ అంటూ రైజర్స్ బ్యాటర్లు ఉప్పల్‌లో రికార్డుల హెూరు సృష్టించారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లను చీల్చిచెండాడుతూ సుదీర్ఘ ఐపీఎల్ చరిత్రలో రెండో అత్యుత్తమ స్కోరు (286)ను తమ పేరిట లిఖించుకున్నారు. అభిషేక్‌శర్మ, హెడ్ జోరుతో మొదలైన రైజర్స్ పరుగుల వరద ఇషాన్ కిషన్ ధనాధన్ సెంచరీతో పతాక స్థాయికి చేరుకుంది. రైజర్స్ తరఫున తొలి మ్యాచ్ ఆడుతున్న పాకెట్ డైనమైట్ ఇషాన్.. ఉప్పల్‌లో రాజస్థాన్ బౌలర్లను ఊచకోత కోశాడు. కండ్లు చెదిరే ఫోర్లు, సిక్స్‌లతో అభిమానులను హెూరెత్తించాడు. భారీ లక్ష్యఛేదనలో జురెల్, శాంసన్ అర్ధసెంచరీలతో పోరాడినా జట్టును గెలిపించలేకపోయారు. ఈ సీజన్‌లో హైదరాబాద్ తమ ప్రత్యర్థులకు కాస్కోండి అంటూ హెచ్చరికలు పంపి 18వ సీజన్‌ను అదిరిపోయే రికార్డులతో మొదలుపెట్టింది.**

**హైదరాబాద్ :** ఐపీఎల్-18వ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అదిరిపోయే బోణీ కొట్టింది. నిరుటి సీజన్ జోరును ఏమాత్రం తగ్గకుండా కొనసాగిస్తూ భారీ విజయంతో కదంతొక్కింది.ఆదివారం ఉప్పల్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ 44 పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌పై ఘన విజయం సాధించింది. తొలుత ఇషాన్ కిషన్(47 బంతుల్లో 106 నాటౌట్, 11ఫోర్లు, 6సిక్స్‌లు), ట్రావిస్ హెడ్(31 బంతుల్లో 67, 9ఫోర్లు, 3సిక్స్‌లు) చెలరేగడంతో హైదరాబాద్ 20 ఓవర్లలో 286-6 స్కోరు చేసింది. ఐపీఎల్ చరిత్రలో ఇది రెండో అత్యుత్తమ స్కోరు. తుషార్ (3-44), తీక్షణ(2-52) రాణించారు. లక్ష్యఛేదనలో రాజస్థాన్ 242-6 స్కోరుకే పరిమితమైంది. జురెల్(35 బంతుల్లో 70, 5ఫోర్లు, 6సిక్స్‌లు), శాంసన్(37 బంతుల్లో 66, 7ఫోర్లు, 4సిక్స్‌లు) అర్ధసెంచరీలతో ఆకట్టుకున్నారు. సిమ్రన్‌జీత్‌సింగ్ (2-46), హర్షల్‌పటేల్ (2-34) రెండేసి వికెట్లు తీశారు. ఇషాన్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

**రైజర్స్ ధనాధన్**

అందరూ ఊహించినట్లుగా గత సీజన్‌కు కొనసాగింపా? అన్నట్లుగా సన్‌రైజర్స్ బ్యాటర్లు ఆది నుంచే వీరవిహారం చేశారు. ప్రత్యర్థి ఎవరన్నది లెక్కచేయని నైజంతో బరిలోకి దిగిన రైజర్స్ ఓపెనర్లు అభిషేక్ (11 బంతుల్లో 24, 5 ఫోర్లు), హెడ్.. రాయల్స్ బౌలర్లకు పట్టపగలే చుక్కలు చూపించారు. ఫజుల్లా ఫారుఖీ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో వరుసగా రెండు ఫోర్లు బాదిన అభిషేక్ తన ఉద్దేశమేంటో చెప్పకనే చెప్పాడు. మరో ఎండ్‌లో హెడ్ తానేం తక్కువ కాదన్నట్లు బౌండరీలు బాదడంతో రైజర్స్ స్కోరు మొదటి నుంచే రాకెట్ వేగాన్ని తలపించింది. ఫారుఖీ వేసిన 3వ ఓవర్‌లో అభిషేక్ హ్యాట్రిక్ ఫోర్లతో చెలరేగితే హెడ్ భారీ సిక్స్‌తో విరుచుకుపడ్డాడు. బౌలింగ్ మార్పుగా వచ్చిన తీక్షణ..అభిషేక్‌ను ఔట్ చేయడంతో తొలి వికెట్‌కు 45 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అభిషేక్ ఔటయ్యాడని ఊపిరి తీసుకునేంత లోపే ఇషాన్ రూపంలో మరో సునామీ రాయల్స్‌ను ముంచెత్తింది. రెండో బంతి నుంచే దంచుడు మొదలుపెట్టిన ఇషాన్..మళ్లీ వెను దిరిగి చూసుకోలేదు. హెడ్ బాదుడుకు జోఫ్రా ఆర్చర్ బలయ్యాడు. ఐదో ఓవర్లో అతడు వరుస బంతుల్లో 4,6,0,4,4,4తో 23 పరుగులు స్కోరు బోర్డుకు జతచేశాడు. పవర్‌ప్లే పూర్తయ్యే సరికి రైజర్స్ వికెట్ నష్టానికి 94 పరుగులు చేసింది. తుషార్ 10వ ఓవర్‌లో భారీ షాట్ ఆడబోయిన హెడ్.. హెట్‌మైర్ క్యాచ్‌తో రెండో వికెట్‌గా వెనుదిరుగడంతో 85 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఇక తన వంతు అన్నట్లు నితీశ్‌కుమార్‌రెడ్డి వచ్చి రావడంతోనే రాయల్స్ బౌలర్లకు ఫోర్‌తో స్వాగతం పలికాడు.

**ఇషాన్ 'పవర్' హిట్టింగ్:**

ఈ సీజన్‌లో తొలిసారి సన్‌రైజర్స్‌కు ఆడుతున్న ఇషాన్‌కిషన్ తన సత్తాఏంటో చేతల్లో చూపెట్టాడు. జాతీయ జట్టులో రీఎంట్రీ కోసం ఎదురుచూస్తున్న ఈ జారండ్ డైనమైట్ పవర్ హిట్టింగ్‌తో అభిమానులను అలరించాడు. ఎక్కడా గేర్ మార్చకుండా ఆడిన ఇషాన్..ఆర్చర్ 13వ ఓవర్‌లో వరుసగా రెండు సిక్స్‌లతో 25 బంతుల్లోనే అర్ధసెంచరీ మార్క్ అందుకున్నాడు. ఇక లాభం లేదనుకుని తీక్షణను తీసుకొచ్చిన కెప్టెన్ పరాగ్ ప్రయత్నం నెరవేరింది. షాట్ ఆడే ప్రయత్నంలో మిడాఫ్‌లో జైస్వాల్ క్యాచ్‌తో నితీశ్ వెనుదిరుగడంతో రైజర్స్ 208-3 స్కోరు చేరింది. దీంతో తక్కువ ఓవర్లలో 200 మార్క్ అందుకున్న జట్టుగా రైజర్స్ నిలిచింది. ఓవైపు వికెట్లు పడుతున్నా..ఇషాన్ మాత్రం ఒత్తిడికి లోనుకాకుండా నింపాదిగా బ్యాటింగ్ కొనసాగించాడు. మరోవైపు క్రీజులోకి వచ్చిన క్లాసెన్ (34)..కిషన్‌కు జత కలువడంతో ఇన్నింగ్స్ స్వరూపం మారిపోయింది. ఆర్చర్ 18వ ఓవర్‌లో క్లాసెన్ 4, 4, 4, 4 బాదితే కిషన్ మరో ఫోర్‌తో 23 పరుగులు జతకలిశాయి. సందీప్‌శర్మ 19వ ఓవర్‌లో క్లాసెన్ క్యాచ్ ఔట్‌గా వెనుదిరుగగా, వరుసగా రెండు సిక్స్‌లతో ఇషాన్ రైజర్స్ అరంగేట్రం మ్యాచ్‌లోనే సూపర్ సెంచరీతో కదంతొక్కాడు. 2016 నుంచి ఐపీఎల్ ఆడుతున్న ఇషాన్‌కు ఈ లీగ్‌లో ఇదే తొలి శతకం. గతంలో అతడి అత్యుత్తమ స్కోరు 99. జురెల్,

**శాంసన్ పోరాడినా..**

భారీ లక్ష్యఛేదనలో రాజస్థాన్‌కు సరైన శుభారంభం దక్కలేదు. 24 పరుగులకే జైస్వాల్(1), కెప్టెన్ పరాగ్(4) స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. ఈ క్రమంలో జురెల్, శాంసన్..రైజర్స్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్నారు. వీరిద్దరూ దూకుడే లక్ష్యంగా ఆడుతూ లక్ష్యాన్ని అంతకంతకు కరిగించే ప్రయత్నం చేశారు. భారీ షాట్లతో విరుచుకుపడుతూ అభిమాలను అలరించారు. ఇన్నింగ్స్ సాఫీగా సాగుతున్న క్రమంలో శాంసన్, జురెల్ వెంటవెంటనే ఔట్ కావడంతో రాజస్థాన్ ఓటమి ఖరారైంది. ఆఖర్లో హెట్‌మైర్(42), శుభమ్ దూబే(34 నాటౌట్) ఆకట్టుకున్నా లాభం లేకపోయింది.

**సంక్షిప్త స్కోర్లు:**

హైదరాబాద్: 20 ఓవర్లలో286-6(ఇషాన్ కిషన్ 106 నాటౌట్, హెడ్ 67, తుషార్ 3-44, తీక్షణ 2-52), రాజస్థాన్: 20 ఓవర్లలో 242-6(జురెల్ 70, శాంసన్ 66, హర్షల్ 2-34, సిమ్రన్‌జీత్ 2-46)

# చెన్నైదే ఎల్‌క్లాసికో

**ముంబైపై ఉత్కంఠ గెలుపు**

**మెరిసిన నూర్ అహ్మద్ రచిన్,**

**గైక్వాడ్ అర్ధ శతకాలు**




చెన్నై: ఐపీఎల్‌లో అత్యంత విజయవంతమైన జట్లుగా ఉన్న ముంబై ఇండియన్స్ (ఎంఐ), చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) మధ్య జరిగిన ఈ సీజన్ తొలి 'ఎల్‌క్లాసికో' పోరులో చెన్నైదే పైచేయి అయింది. ఎంఏ చిదంబరం స్టేడియంలో ఇరుజట్ల మధ్య ఆదివారం రాత్రి జరిగిన 'లో స్కోరింగ్ థ్రిల్లర్'లో చెన్నై.. 4 వికెట్ల తేడాతో గెలిచి మెగాటోర్నీని విజయంతో ఆరంభించింది. టాస్ గెలిచి ముందు ప్రత్యర్థిని స్పిన్ ఉచ్చులో బంధించిన సీఎస్‌కే.. ఆ జట్టును 155/9కే పరిమితం చేసింది. ఈ సీజన్‌లో చెన్నైకి ఆడుతున్న ఆఫ్గానిస్థాన్ స్పిన్నర్ నూర్ అహ్మద్ (4/18) స్పిన్ మాయకు తోడు ఖలీల్ అహ్మద్ (3/29) పేస్‌కు ముంబై నిలవలేకపోయింది.

తిలక్ వర్మ (25 బంతుల్లో 31, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) టాప్ స్కోరర్ కాగా తాత్కాలిక సారథి సూర్యకుమార్ యాదవ్ (29), దీపక్ చాహర్ (15 బంతుల్లో 28 నాటౌట్‌బీ 2 ఫోర్లు, 2 సిక్సర్లు) ఫర్వాలేదనిపించారు. ఛేదనలో ఒక దశలో చెన్నై.. 78/2తో పటిష్టంగా కనిపించింది. రుతురాజ్ గైక్వాడ్ (26 బంతుల్లో 53, 6 ఫోర్లు, 3 సిక్సర్లు) క్రీజులో ఉన్నంతసేపు చెన్నై స్కోరు రాకెట్ వేగాన్ని తలపించింది. కానీ ముంబై స్పిన్నర్ విఘ్నేశ్ (3/32) స్పిన్‌తో ఆతిథ్య జట్టు విజయం కోసం చెమటోడ్చక తప్పలేదు. గైక్వాడ్‌తో పాటు దూబె (9), హుడా (3), కరన్ (4) నిష్క్రమించినా రచిన్ రవీంద్ర (45 బంతుల్లో 65 నాటౌట్, 2 ఫోర్లు, 4 సిక్సర్లు), జడేజా (17) చెన్నైని విజయతీరాలకు చేర్చారు. ఆఖర్లో జడ్డూ రనౌట్‌గా నిష్క్రమించడంతో ధోనీ క్రీజులోకి రాగానే చిదంబరం స్టేడియం హెూరెత్తిపోయింది. నూర్ అహ్మద్‌కే 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

**తిప్పేసిన నూర్**

ముంబై తొలి ఓవర్‌లోనే రోహిత్ శర్మ వికెట్‌ను కోల్పోయింది. ఖలీల్.. రోహిత్‌ను డకౌట్ చేయడంతో పాటు రికెల్టన్ (13)నూ క్లీన్‌బౌల్డ్ చేసి ముంబైని ఆదిలోనే దెబ్బకొట్టాడు. విల్ జాక్స్ (11)ను అశ్విన్ బోల్తా కొట్టించాడు. 8వ ఓవర్లో బంతిని అందుకున్న నూర్.. తన రెండో ఓవర్లోనే సూర్యను బోల్తా కొట్టించాడు. వికెట్ల వెనుక ధోనీ అద్భుత స్టంపింగ్‌తో సూర్య ఇన్నింగ్స్‌కు తెరపడింది. 13వ ఓవర్లో నూర్.. రాబిన్ మింజ్ (3), తిలక్ (31)ను ఔట్ చేసి ముంబైకి డబుల్ స్ట్రోక్ ఇచ్చాడు. తన చివరి ఓవర్లో అతడు నమన్ (17)నూ బౌల్డ్ చేశాడు. నాలుగు ఓవర్లలో అతడు ఒక్క బౌండరీకి కూడా ఇవ్వలేదు.

**సంక్షిప్త స్కోర్లు**

ముంబై: 20 ఓవర్లలో 155/9 (తిలక్ 31, సూర్య 29, నూర్ 4/18, ఖలీల్ 3/29)బీ చెన్నై: 19.1 ఓవర్లలో 158/6 (రచిన్ 65 నాటౌట్, రుతురాజ్ 53, విఘ్నేశ్ 3/32, దీపక్ 1/18)

## సిరీస్ కివీస్ వశం

**నాలుగో టీ20లో పాక్ పరాభవం**

**మౌంట్ మాంగనుయ్:** సొంతగడ్డపై పాకిస్థాన్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను న్యూజిలాండ్ మరో మ్యాచ్ మిగిలుండగానే సొంతం చేసుకుంది. బే ఓవల్ వేదికగా పాకిస్థాన్‌తో జరిగిన నాలుగో టీ20లో కివీస్.. 115 పరుగుల భారీ తేడాతో నెగ్గి సిరీస్‌లో 3-1 ఆధిక్యాన్ని సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్.. నిర్ణీత ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 220 పరుగుల భారీ స్కోరు చేసింది. ఫిన్ అలెన్ (20 బంతుల్లో 50, 6 ఫోర్లు, 3 సిక్సర్లు), కెప్టెన్ మైఖేల్ బ్రాస్‌వెల్ (26 బంతుల్లో 46 నాటౌట్, 5 ఫోర్లు, 2 సిక్సర్లు), సీఫర్ట్ (22 బంతుల్లో 44, 3 ఫోర్లు, 4 సిక్సర్లు) వీరవిహారం చేశారు. ఎప్పుడెలా ఆడుతుందో తెలియని పాక్.. ఛేదనలో 16.2 ఓవర్లలో 105 పరుగులకే కుప్పకూలింది.

## భారత మహిళల జట్టుకు రజతం

**సెపక్‌తక్రా ప్రపంచకప్**

పాట్నా: సెపక్‌తక్రా ప్రపంచకప్‌లో భారత మహిళల జట్టు రజతంతో సత్తా చాటింది. బీహార్ రాజధాని పాట్నాలో జరుగుతున్న ఈ పోటీలలో భాగంగా ఆదివారం జరిగిన ఉమెన్స్ డబుల్స్ ఫైనల్‌లో భారత్.. 0-2 (9-15, 9-15)తో మలేషియా చేతిలో ఓడింది. 20 దేశాలు పోటీపడుతున్న ఈ టోర్నీలో మహిళల డబుల్స్ ఈవెంట్‌ను ప్రవేశపెట్టడం ఇదే తొలిసారి కాగా మొదటి ప్రయత్నంలోనే భారత జట్టు రజతం దక్కించుకోవడం విశేషం. పురుషుల డబుల్స్‌లోనూ భారత జట్టు కాంస్యం గెలిచింది. ఈ టోర్నీలో భారత జట్టు ఇప్పటికే ఒక రజతం, మూడు కాంస్యాలు సాధించగా మరో మూడు విభాగాల్లో పతకాలు దక్కించుకునే దిశగా ముందుకు సాగుతోంది.

## దీప్తికి బంగారు పతకం

**ఖేలో ఇండియా పారాగేమ్స్‌లో**

**సత్తా చాటిన తెలంగాణ క్రీడాకారులు**

హనుమకొండ చౌరస్తా, మార్చి 23: న్యూఢిల్లీ వేదికగా జరుగుతున్న 2వ ఖేలో ఇండియా పారాగేమ్స్-2025లో 400 మీటర్ల అథ్లెటిక్స్ టీ-20 కేటగిరి ఈవెంట్లో దీప్తి (58.20) బంగారు పతకం సాధించింది. లాంగ్‌జంప్‌లో కనకప్ప టీ-44 కేటగిరీలో 5.30 మీటర్స్ డిస్టెన్స్‌తో కాంస్య పతకం గెలుపొందారు. ఆదివారం ఈ టోర్నీలో భారత్ రెండో స్వర్ణం సాధించింది. పది మీటర్ల షూటింగ్ ఈవెంట్‌లో తెలంగాణకు చెందిన షూటర్ శ్రీధర్.. బంగారు పతకం సాధించాడు.పది మీటర్ల షూటింగ్ ఈవెంట్‌లో పావని కాంస్య పతకంతో మెరిసింది. పతక విజేతలు, కోచ్‌లు, మేనేజర్లను పారా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ గడిపల్లి ప్రశాంత్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, అసోసియేషన్ మెంబర్స్ అభినందించారు.



# ప్రదర్శన సరే వ్వాట్ నెక్ట్స్ రాశీ?


నేటి జనరేషన్ స్టార్స్ లో తెలివైన ఎంపికలతో కెరీర్ బండిని నడిపిస్తున్న భామగా రాశీ ఖన్నాకు గుర్తింపు ఉంది. టాలీవుడ్ లో యంగ్ హీరోల సరసన నటిస్తూనే, దర్శకద్వయం రాజ్ అండ్ డీకే ప్రాజెక్ట్ %-%ఫర్జీ%-%లో నటించింది. నటనకు ఆస్కారం ఉన్న పాత్రలో ఈ బ్యూటీ పాన్ ఇండియాలో అభిమానులను ఫిదా చేసింది. ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ హిందీ చిత్రాల్లో నటించేందుకు ప్రణాళికల్ని సిద్ధం చేసింది. ఆరణ్మనై 4 తో కమర్షియల్ విజయం అందుకుంది.  ది సబర్మతి రిపోర్ట్, సర్దార్ లాంటి సినిమాలు తనకు నటిగా మంచి పేరు తెచ్చాయి. తెలుసు కదా! అనే తెలుగు చిత్రంలోను ఈ బ్యూటీ నటిస్తోంది. అటు బాలీవుడ్ లో ఇంకా టైటిల్ నిర్ణయించని ఎ క్రేజీ మూవీలో నటిస్తోంది. కెరీర్ మ్యాటర్ ఇలా ఉండగానే, రాశీ యూత్ లో తన ఫాలోయింగ్ ఎంతమాత్రం తగ్గకుండా జాగ్రత్త పడుతోంది. ప్రస్తుత కాంపిటీషన్ లో తనను తాను నిలబెట్టుకునేందుకు వరుస ఫోటోషూట్లతో ఫ్యాన్ డమ్ కి టచ్ లో ఉంది.  రాశీ తాజాగా తన ఫిట్నెస్ గురూ కుల్ దీప్‌తో కలిసి జిమ్ లో శ్రమిస్తున్న కొన్ని ఫోటోలను షేర్ చేసింది. రాశీ పర్ఫెక్ట్ ఫిట్ టోన్డ్ బాడీని హైలైట్ చేస్తూ ఈ ఫోటోషూట్ గుబులు పుట్టిస్తోంది. బ్లాక్ అండ్ బ్లాక్ - ఆల్ బ్లాక్ ట్రాక్ లో ఉన్న ఈ ఫోటోగ్రాఫ్స్ ఇంటర్నెట్ లో తుఫాన్ సృష్టిస్తున్నాయి. రాశీ నడుము నెమ్మదిగా జీరో నుంచి మైనస్ సైజ్ కి తగ్గిపోవడం ఖాయమని ఈ హార్డ్ వర్క్ చెబుతోంది. కొంత కఠినమైన వ్యాయామ సెషన్స్ కి రాశీ ఖన్నా అటెండవుతోంది. %--%నేను ఏడవకుండా ఆ సెషన్‌లో బయటపడ్డాను. సెల్ఫీలు తీసుకునేంత అందంగా అనిపించింది! అంటూ కొంటె ఫన్నీ ఈమోజీని రాశీ షేర్ చేసింది. రాశీని షేపప్ చేసేందుకు కోచ్ కుల్ దీప్ సేథి చాలా శ్రమిస్తున్నారనడానికి ఈ ఫోటోలే ప్రూఫ్.

# అంజలి సూపర్ స్టైలిష్ గ్లామర్ లుక్

తెలుగు అమ్మాయి అయిన అంజలి తమిళ సినిమా ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా దూసుకు పోతుంది. తెలుగులోనూ ఈమె పలు సినిమాల్లో నటించినప్పటికీ ఆశించిన స్థాయిలో స్టార్‌డం దక్కలేదు. తెలుగు సినిమాలతో పోల్చితే తమిళ్ సినిమాలతో అంజలికి ఎక్కువ గుర్తింపు లభించింది. ప్రస్తుతం తమిళ్‌లో పలు పెద్ద సినిమాల్లో నటిస్తున్న అంజలి సోషల్ మీడియా ద్వారా తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. సాధారణంగా అంజలి ఏ ఫోటోలు షేర్ చేసినా సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఉంటాయి. అలాంటిది స్టైలిష్ లుక్‌తో పాటు గ్లామర్ పిక్స్ షేర్ చేస్తే వైరల్ కాకుండా ఎలా ఉంటాయి.

సింపుల్ ఔట్ ఫిట్‌లోనూ స్టైలిష్ లుక్‌తో మెరిపించే విధంగా అంజలి సర్‌ప్రైజ్ చేసింది. ఆకట్టుకునే బ్యూటీఫుల్ మేకోవర్‌తో పాటు, డీసెంట్ హెయిర్ స్టైల్‌తో, డిఫరెంట్ డిజైనర్ ఔట్ ఫిట్‌ను ధరించిన అంజలి షేర్ చేసిన ఈ ఫోటోల్లో డిఫరెంట్‌గా ఫోటోలకు ఫోజ్‌లు ఇచ్చింది. నడుము అందం చూపించడంతో చూపు తిప్పుకోనివ్వడం లేదు. కొందరు హీరోయిన్స్ స్కిన్ షో చేస్తే ఎబ్బెట్టుగా ఉంటుంది. కొందరు స్కిన్ షో చేస్తేనే వారి ఫోటోలను చూడగలం. కానీ అంజలి స్కిన్ షో చేయకుండానే తన అందంను చూపించి చూపు తిప్పుకోనివ్వడం లేదు. ఒకప్పుడు కాస్త బొద్దుగా అనిపించే అంజలి ఇప్పుడు సన్నగా నాజూకుగా తయారు అయింది. సినిమాల్లో కంటే ఇలా ఫోటో షూట్స్‌లో మరింత అందంగా కనిపిస్తుంది.

అంజలి 1986 జూన్ 16న ఏపీలోని తూర్పు గోదావరి జిల్లా రాజోలులోని ఒక తెలుగు కుటుంబంలో జన్మించింది. అంజలికి ఒక సోదరితో పాటు ఇద్దరు సోదరులు ఉన్నారు. స్కూలింగ్‌ను రాజోలులో పూర్తి చేసిన అంజలి చెన్నైకి వెళ్లి మ్యాథ్స్‌లో డిగ్రీని పూర్తి చేసింది. కుటుంబ సభ్యుల మద్దతుతో అంజలి సినిమా ఇండస్ట్రీలో ఎంట్రీ ఇచ్చింది. తెలుగు సినిమాల్లో మొదట నటించిన పెద్దగా గుర్తింపు రాకపోవడంతో తమిళ సినిమా ఇండస్ట్రీలో ప్రయత్నాలు చేసింది. మోడలింగ్‌లోనూ రాణించిన అంజలి 2006 సంవత్సరంలో పోటో అనే సినిమాతో అరంగేట్రం చేసింది. ఆ తర్వాత 2007లో తమిజ్ అనే సినిమాలో నటించడం ద్వారా తమిళ నాట గుర్తింపు దక్కించుకుంది.





# మైండ్ బ్లాక్ చేసిన ప్రగ్య బ్యాక్ లెస్ ఫోజ్

సౌత్‌లో పాపులరై, బాలీవుడ్ ని ఏలాలని కలలు గంది ప్రగ్య జైశ్వాల్. ఈ బ్యూటీ ఇటీవల కొంతకాలంగా ముంబైలో సెటిలైంది. అక్కడ తన స్నేహితురాళ్లు మంచు లక్ష్మీ ప్రసన్న, రకుల్ ప్రీత్ లతో కలిసి కెరీర్ వేటలో బిజీ బిజీగా ఉంది. ఇదే సమయంలో హైదరాబాద్ కనెక్షన్స్ ని ప్రగ్య విడిచిపెట్టడం లేదు. తెలుగు పరిశ్రమలో అంది వచ్చే ఏ అవకాశాన్ని వదులుకోవడం లేదు. నటిగా తనను తాను నిరూపించుకునేందుకు ఈ భామ ఇప్పటికే చాలా దూరం ప్రయాణించింది. పోరాటం సాగించింది. దశాబ్ధ కాలంగా అనుకున్నది సాధించడమే ధ్యేయంగా ముందుకు సాగుతోంది. టాలీవుడ్ లో తనదైన ముద్ర వేయాలని తపించిన ఈ భామ కొన్ని అరుదైన అవకాశాలను అందుకుంది. ఆరంభం కంచెలో నటనకు ఆస్కారం ఉన్న పాత్రను అందుకుంది. వరుణ్ తేజ్ డెబ్యూ మూవీకి ప్రగ్య ప్రధాన ఆకర్షణగా మారింది. కానీ ఆ తర్వాత దానిని మరో స్థాయికి తీసుకెళ్లాల్సి ఉండగా, అగ్ర హీరోల సినిమాల్లో గ్లామరస్ పాత్రలకు పరిమితమైంది.

ఎన్బీకే సరసన అఖండ, డాకు మహారాజ్ లాంటి భారీ చిత్రాలలో నటించిన ప్రగ్య జైశ్వాల్, సల్మాన్ తో కిసీ కా భాయ్... లాంటి పరిధి తక్కువ ఉన్న పాత్రల్లో మెరిసింది. బాలయ్యతో రెండు సినిమాలు కమర్షియల్ విజయాలు అందుకున్నా బోల్డ్ పెర్ఫామర్ గా తన గుర్తింపును పరిమితం చేసాయి. తన ఎంపికల గురించి నిజాయితీగా అంగీకరించే ప్రగ్య జైశ్వాల్ తదుపరి మరో పెద్ద అవకాశం కోసం ప్రయత్నిస్తోంది.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com